# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | ఆదివారం | 31-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:163 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఈరోజు తర్వాత అసెంబ్లీకి రాను

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. ఆ పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోనని సంచలన ప్రకటన చేశారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, గన్ పార్క్ వద్దకు తన మద్దతుదారులతో చేరుకున్న రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### తొక్కిసలాట బాధితులకు
# ఆర్సీబీ అండ

- ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం
- చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి
- విషాదం జరిగిన మూడు నెలల తర్వాత ఆర్సీబీ ప్రకటన



ఆగస్టు30,(నిజం చెపుతాం)
ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన సంబరాల్లో జరిగిన ఘోర విషాదంపై దాదాపు మూడు నెలల మౌనం తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం ఎట్టకేలకు స్పందించింది. తీవ్ర విమర్శల నేపథ్యంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది అభిమానుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు శనివారం అధికారికంగా వెల్లడించింది.

### సెండాయ్ నగరంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికిన ప్రవాస
# భారతీయులు

## ట్రేడ్, టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో భాగస్వామ్యమే లక్ష్యంగా చర్చలు

- బుల్లెట్ ట్రైన్‌లో సెండాయ్ నగరానికి ప్రయాణించిన ఇరువురు నేతలు
- భారత రాష్ట్రాలు, జపాన్ ప్రిఫెక్చర్ల మధ్య సహకారానికి ప్రత్యేక చొరవ
- 16 మంది జపాన్ గవర్నర్లతో టోక్యోలో ప్రధాని మోదీ సమావేశం
- జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణించిన మోదీ



ఆగస్టు30,(నిజం చెపుతాం) భారత ప్రధాని నరేంద్ర మోదీ తన జపాన్ పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి ప్రఖ్యాత షింకన్‌సెన్ (బుల్లెట్ ట్రైన్)లో ప్రయాణించారు. ఇరువురు నేతలు సెండాయ్ నగరానికి చేరుకున్నారు. ఈ ప్రయాణానికి సంబంధించిన ఫొటోలను మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. సెండాయ్‌కు చేరుకున్న మోదీకి అక్కడి ప్రవాస భారతీయులు, స్థానికులు "మోదీ-సాన్, స్వాగతం!" అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. జపాన్‌తో సంబంధాలను కేవలం జాతీయ స్థాయిలోనే కాకుండా, ప్రాంతీయ స్థాయికి కూడా విస్తరించే లక్ష్యంతో ప్రధాని మోదీ కీలక అడుగులు వేశారు. పర్యటనలో భాగంగా ఆయన టోక్యోలోని 16 జపాన్ ప్రిఫెక్చర్ల (రాష్ట్రాలు) గవర్నర్లతో సమావేశమయ్యారు. భారత్-జపాన్ స్నేహంలో రాష్ట్రాలు, ప్రిఫెక్చర్ల మధ్య సహకారం ఒక ముఖ్యమైన స్తంభం వంటిదని ఈ సందర్భంగా మోదీ అన్నారు. దీని కోసం 15వ భారత్-జపాన్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా "రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య కార్యక్రమాన్ని" ప్రారంభించినట్లు తెలిపారు.

### రాజకీయం అంటేనే అధికారం అన్నట్లుగా
# వ్యవహరిస్తున్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డిసంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి రాజకీయల నుంచి జాతీయ రాజకీయలకు ఎదిగారని, తను నమ్మిన సిద్దాంతాలను సురవరం సుధాకర్ రెడ్డి చివరివరకు ఆచరించారని సీఎం రేవంత్ అన్నారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారని, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం ఆనాడు సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో గోల్కొండ పత్రిక ద్వారా ప్రజల్లో స్ఫూర్తినింపారని.. మొదటితరంలో సురవరం, బూర్గుల వంటివారు పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చారని అన్నారు.

### ఒక్కరోజే భారీగా పెరిగిన
# బంగారం ధర

- తులం బంగారంపై రూ.1,640 పెరిగిన వైనం
- లక్షా ఐదు వేలకు చేరువలో 24 క్యారెట్ల పసిడి
- వెండి కూడా పైపైకే.. కిలోపై రూ.1,100 పెరుగుదల



బంగారం ధర మరోసారి ఆకాశాన్నంటింది. పసిడి ప్రియులకు భారీ షాకిస్తూ, ఒక్కరోజులోనే ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. ఈనాటి ట్రేడింగ్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1,640 పెరగడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. వెండి కూడా బంగారం బాటలోనే పయనించి, ధరల మోత మోగించింది.

### హెచ్-1బీ వీసాలపై
# అమెరికా కొరడా

- హెచ్-1బీ వీసా నియామకాలపై అమెరికా న్యాయశాఖ నిఘా ముమ్మరం
- అమెరికన్లను కాదని విదేశీయులకు ఉద్యోగాలిస్తే ఫిర్యాదు చేయాలని పిలుపు
- ఇప్పటికే పలు కంపెనీలపై దర్యాప్తు ప్రారంభం, చర్యలు తీసుకున్నట్లు వెల్లడి




అమెరికాలో అత్యంత కీలకమైన హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌పై ట్రంప్ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వీసాల కింద జరిగే నియామక ప్రక్రియల్లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అమెరికా న్యాయ శాఖ తన నిఘాను తీవ్రతరం చేసింది. అమెరికన్ పౌరులను కాదని విదేశీ వీసాదారులకు ఉద్యోగాలిచ్చే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు ఇప్పటికే పలు సంస్థలపై దర్యాప్తు ప్రారంభించినట్టు ప్రకటించింది.

### పీసీ ఘోష్ కాదు..
# పీసీసీ ఘోష్ కమిషన్

## ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన




- ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు
- కనీసం 15 రోజులపాటు అసెంబ్లీని నడపాలని డిమాండ్
- కాళేశ్వరం సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధమని ప్రకటన

హైదరాబాద్,ఆగస్టు30,(నిజం చెపుతాం) రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఓట్ల సవరణ పేరుతో చోరీకి పాల్పడే
# అవకాశం ఉంది

**కేంద్ర ఎన్నికల సంఘంపై సీఎం స్టాలిన్ తీవ్ర ఆరోపణలు**

- బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది.. అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్
- బీహార్ తరహా పరిస్థితి రాకుండా చూడాలని పిలుపు



ఆగస్టు30,(నిజం చెపుతాం) తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ కేంద్ర ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించే కుట్ర జరగవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో జరిగిన తరహాలోనే ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా బూత్ స్థాయి ఇన్‌ఛార్జులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యలను
# కేబినెట్‌లో చర్చిస్తాం

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తాం

- తమ సమస్యలపై వినతిపత్రం అందజేత
- జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి
- సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ
- ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి
- స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. శనివారం నాడు విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు.



### రాజ్‌గఢ్‌లో
# క్లౌడ్ బరస్ట్

రాంబన్: జమ్మూ కాశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలోని రాజ్‌గఢ్ తహసీల్‌లోని డ్రుబ్లా నట్నా, కుమైట్ ప్రాంతాలలో శనివారం క్లౌడ్ బరస్ట్(సంభవించిన తరువాత కనీసం ముగ్గురు మరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. ఈ సంఘటన తెల్లవారుజామున 12.30 గంటల ప్రాంతంలో జరిగిందని, రెండు ఇళ్లు, ఒక పాఠశాల భవనం వరద నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు.

### సమర్థుడు ఎవరో, అసమర్థుడు ఎవరో
# చెప్పాలి

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ నేత శ్యామల పరోక్ష ఝుమర్శలు

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. పరీక్షలు నిర్వహించడంలో విద్యాశాఖ మంత్రి ఫెయిల్ అంటూ శ్యామల సోషల్ మీడియాలో స్పందించారు. "పదవ తరగతి పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్! డీఎస్సీ పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్!



# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

యాదగిరిగుట్ట,ఆగష్టు30(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామానికి చెందిన చింతపండు నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి.బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత,ఐలయ్య సౌజన్యంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. పేద ప్రజలకు చేయూతను అందించడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు పులుగం రవి కుమార్,సీనియర్ నాయకులు సుంకె ప్రసాద్,గణేష్ గౌడ్, గోపాల్,శివానంద్,సిద్దిరాజు,నరహరి,రవి, శ్రీను గౌడ్,కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబరు ఒకటిన మహాధర్నా జయప్రదం చేయండి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి,ఆగస్టు,30 (నిజం న్యూస్ జిల్లా నాయకులు, మనుగొండ రమేష్ మాట్లాడుతూ పిఆర్ టియుటిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నాడు చేపట్టనున్న పెన్షన్ విద్రోహ దినమును ఇందిరా పార్కు వద్ద శాంతియుతంగా చేసే మహాధర్నాను విజయవంతం చేయాలి ఇట్టి కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులతో పాటు ఒపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని సీపీఎస్ రద్దుకై పిఆర్టి గొంతుకై తమ గలాన్ని వినిపించాలని మనవి.మన కోసం, మన కుటుంబాల భవిష్యత్తు కోసం స్వచ్ఛందంగా తరలిరావాలి 2004 సెప్టెంబర్ 1 నాడు నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేసిన అప్పటి నుంచే పీఆర్టీయూ ఈ విధానాన్ని రద్దు చేయాలని దశలవారీగా పోరాటాలు చేస్తుంది,గూడూరు మండలం నుంచి



అధిక సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగులు పాల్గొనాలని మనవి చేయుచున్నను.

# మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలపై మున్సిపల్ అధికారికి వినతి పత్రం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 30: భూపాలపల్లి స్థానిక ప్రజలు కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారని దొంగల రాజేందర్ అన్నారు. ఈరోజు భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలపై బీజేపీ అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ కలుషితమైన నీరు త్రాగడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రజలు మిషన్ భగీరథ నుండి వస్తున్నటువంటి మరికి నీరు వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రజలు స్వయంగా తెలియజేశారని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన ప్పటికీ దోమల నివారణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు మున్సిపల్ పరిధిలోని అనేక కాలనీలలో చెత్తాచెదారం సైడ్ కాలువలలో పేరుకుపోయి ఉన్నాయన్నారు. కోతుల బెడద తో ప్రజల ఆందోళన చెందుతున్నారని అన్నారు. వార్డుల విభజన



సరిగ్గా చేయాలని ఓటర్లు రెండు మూడు వార్డుల్లో ఓటర్లుగా నమోదయి ఉంటున్నారని అన్నారు. వార్డుల విభజన పాలనకు అనుకూలంగా లేదనీ పై సమస్యలపై మున్సిపల్ అధికారులు కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బట్టు రవి, తాటి కంటి రవికుమార్, జోరు కృష్ణ, బండారు లోకేష్, దేవరకొండ వెంకటేష్, తాండ్ర హరీష్, సంతోష్, దేవేందర్ దేవరకొండ ప్రశాంత్, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు

# చెట్టు నుండి పడి గాయపడ్డ వ్యక్తి

**- సమయస్ఫూర్తితో ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన 108 సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ ఫక్రుద్దీన్**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 30(నిజం న్యూస్)గంగారాం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన నకిరాబోయిన సతీష్ (35) చెట్టు ఎక్కి పని చేస్తుండగా జారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. రిబ్స్ వద్ద అంతర్గత గాయాలు కావడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొన్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అతన్ని సమీపంలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్సి) తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు, గాయాల తీవ్రత దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం వెంటనే నర్సంపేటకు తరలించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో 108 అంబులెన్స్ కోసం ఫోన్ చేయగానే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్



రవి, పైలట్ ఫఖ్రుద్దీన్ తక్షణం స్పందించి అంబులెన్స్‌తో పీహెచ్ సి కి చేరుకున్నారు. అక్కడినుంచి రోగిని జాగ్రత్తగా తీసుకెళ్లి, ఛాతి కదలికలను తగ్గించేందుకు ఇమ్మొబలైజ్ చెస్ట్ చేసి, ఆక్సిజన్ అందించుకుంటూ అత్యవసరంగా నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వైద్యులు సతీష్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ తగిన చికిత్స అందిస్తున్నారు. సమయానికి అద్భుతంగా స్పందించిన 108 సిబ్బందికి సతీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు కూడా 108 సిబ్బంది సేవలను అభినందిస్తూ %-% "అవసరమైన సమయంలో ఎల్లప్పుడూ అండగా నిలిచే 108 అంబులెన్స్ సిబ్బంది నిజమైన సేవకులు" అని కొనియాడారు.

# రోహింగ్యా గో బ్యాక్ నినాదంతో ర్యాలీ

జడ్చర్ల ఆగస్టు 30 (నిజం చెపుతాం) గోనయో ఫౌండేషన్ తరపున రోహింగ్యా గో- బ్యాక్ అనే చిన్న నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఫౌండర్ ప్రశాంత్ మాట్లాడుతూ మన భారతదేశంలోకి రోహింగ్యాలు అక్రమ వలసలు ఇటీవల కాలంలో చాలా పెరుగుతున్నాయి, ఆలాగే ముఖ్యంగా నాలుగు రాష్ట్రాలలో 40 వేల నుండి 50 వేల మంది వరకు ఉన్నారు అనేది కేంద్రం యొక్క నివేదిక. 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వాళ్ళ పౌరసత్వాన్ని ఏ రాష్ట్రం కూడా అంగీకరించ రాదు అని చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాని ఉద్దేశించి బిజెపి సీనియర్ నాయకులు .నర్సింహులు మాట్లాడుతూ కొన్ని పార్టీలు, సంస్థలు మార్వాడి గో- బ్యాక్ అనే నినాదంతో హిందువులని విడాగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు, ఇందులో భాగంగా ముందుగా రోహింగ్యలని మన భారతదేశంలోకి అడుగుపెట్టనీయకుండా చేయాలని ప్రతి రాష్ట్రాన్ని ఆయన ఈ సంస్థ ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలెం సూరిబాబు గౌడు, ఏబీవీపీ నాయకులు బాల్ రాజు, అనిల్, సాంబశివరావు, శ్రీధర్, రాజేష్



ముదిరాజు, సతీష్ చారి, మణికంఠ, శ్రీశైలం, చింటూ, చరణ్, రాహుల్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**- మాదన్నపేట లో ఎం సిపిఐ (యు) ఇంటింటి సర్వే**
**- ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు**
**- కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలి .**
**- ఎం సి పి ఐ (యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 30(నిజం న్యూస్)అనతి కాలంలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు . ఈరోజు నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో ఎం సి పి ఐ ( యు)నాయకుల బృందం ఇంటింటి సర్వే చేస్తూ , గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది . అనంతరం రాజమౌళి మాట్లాడుతూ స్థానిక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న పట్టించుకోని నాధుడే కరువయ్యా డన్నారు . ఎన్నికల ముందు ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని , ఒకవైపు రైతాంగం యూరియా కోసం పస్తులు ఉంటూ రోజుల తరబడి లైన్లో నిలుచున్న దొరకని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు . ఈ స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు . ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు




వేయించుకున్న నాయకులు , పదవులు పొందాక తిరిగి ప్రజల మొహం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఒకవైపు ప్రజల ఉపాధిని దెబ్బతీస్తూ విలీనం పేరుతో గ్రామ సీమలను నిర్వీర్యం చేసిందన్నారు . ప్రజలను అడిగినప్పుడు వారు తీవ్ర ఆవేదనతో తమ సమస్యలను మాకు వివరించారన్నారు . మళ్లీ స్థానిక ఎన్నికల పేరుతో వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు . అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు . పరిష్కారం చేయని యెడల ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం , గ్రామపార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ , మండల కమిటీ సభ్యులు గుర్రం రవి , ఆకుల రాజేందర్ , దండు సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు .

# 42 శాతం రిజర్వేషన్ల అంశంపై బీసీల సమావేశం

జడ్చర్ల ఆగస్టు 30, (నిజం చెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన పలుమార్లు మంత్రివర్గ సమావేశం జరిగినా ప్రయోజనం శూన్యమని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంఆవరణంలో ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై చిత్తశుద్ధితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పృత్నంచేయలేదని,నెలరోజులపాటునడిచినపార్లమెంటుసమావేశాలలో అవకాశం ఉండి కూడా బీసీ రిజర్వేషన్లపై ప్రధాన ప్రతిపక్ష నేతరాహుల్ గాంధీ.మాట్లాడకపోవడ కూడా కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేకత కు నిదర్శనమని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243బిడి(6) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను పెంచుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం మరో మారు బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ప్రత్యేక జీవో ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికలకు వెళితే తెలంగాణ రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీకి రాజకీయం పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, కార్మిక విభాగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కర్యదర్శిలింగంపేటశేఖర్,బాలస్వామి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ బీమ్ రాజు, బీసీ జాగృతి సేన మండల సహయ కార్యదర్శి చెన్నయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న-సన్న కారు రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం ఆగస్టు 30,(నిజం న్యూస్) గత వానాకాలం కంటే అధికంగా యూరియా సరఫరా..పెద్ద రైతులు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను వినియోగించాలిప్రస్తుత అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి.యూరియా పంపిణీ, లభ్యత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్. రామగుండం ప్రాంతం పరిధిలోని చిన్న,సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందుబాటులో.. ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారుశనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో.. యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం, అంతర్గాం,పాలకుర్తి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కోరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల



మేరకు యూరియా అందుబాటులో.. ఉందని,రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో.. మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్ కుమార్, కల్వల సతీష్,కొప్పుల ప్రకాష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీబస్సులో పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

**- తొర్రూరు ఆర్టీసీ కంట్రోలర్ ధర్మారపు దర్గయ్య**

తొర్రూరు ఆగస్ట్ 30(నిజం చెప్పుతాం ) ఆర్టీసీబస్సులో ప్రయాణిస్తూ అనుకోకుండా వస్తువులు ఉన్న తన బ్యాగును మరిచిపోయి బస్సు దిగిపోయిన ప్రయాణికురాలి బ్యాగును తిరిగి ఆమెకు అప్పగించిన సంఘటన శనివారం ఉప్పల్ బస్టాప్ లో చోటుచేసుకుంది. తొర్రూర్ ఆర్టిసి కంట్రోలర్ ధర్మారపు దర్గయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. తొర్రూరు ఆర్టీసీ బస్సు డిపోకు చెందిన బస్సులో ఒక ప్రయాణికురాలు శనివారం జగద్గిరిగుట్టకు వెళుతున్న క్రమంలో బస్సు దిగే హడావుడిలో ఆర్టీసీ బస్సులో తన బ్యాగు మర్చిపోయి హడావుడిగా దిగిపోయింది. కొద్దిసేపటి తర్వాత తన బ్యాగును, అందులో ఉన్న సెల్ ఫోను, కొంత నగదు బస్సులో పోగొట్టుకున్నట్లు గుర్తించిన మహిళ వెంటనే ఉప్పల్ రింగ్ రోడ్ లోని ఆర్టీసీ బస్ స్టాప్ వద్దకు చేరుకొని బస్సులో తన బ్యాగులు మర్చిపోయిన విషయాన్ని బస్ స్టాప్ లో డ్యూటీ లో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్ ధర్మారపు దర్గయ్యకు వివరించింది. వెంటనే స్పందించిన కంట్రోలర్ దర్గయ్య తమ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్లకు ఫోన్ చేసి ఆ బస్సులో మహిళ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును, సెల్ ఫోనును తెప్పించి ఆ ప్రయాణికురాలికి అందజేశారు. తాను




మర్చిపోయిన బ్యాగును వెంటనే స్పందించి తనకు గట్టిగా చేసిన ఆర్టీసీ కంట్రోల్ జరగకు ఆ మహిళా ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ద:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




రామగుండం ఆగస్టు 30,(నిజం న్యూస్)దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్.నగరంలో..పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో.. కార్పొరేషన్ పని తీరు పై,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో..కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో..చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని,దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హస్టల్స్ ను,ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు.అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి,ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని,టీబి సర్వే ఎలా జరుగుతుంది,తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహణ...జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి

రామగుండం ఆగస్టు 30, (నిజం న్యూస్)సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (సి.డబ్ల్యూ.ఎస్.ఎన్) కోసం సెప్టెంబర్ 2,3 తేదీలలో అమర్ చంద్ కళ్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ.. వినియోగించుకోవాలని అవసరమైన పిల్లలు తమ తల్లిదండ్రులు నాయకులతో హాజరుకావాలని తెలిపారు. ప్రత్యేక శిబిరానికి వికలాంగత స్పష్టంగా కనిపించే రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రం లేని వారు ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన సర్టిఫికెట్ ను సంబంధిత హెడ్మాస్టర్ ధ్రువీకరించి తీసుకొని రావచ్చు,ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు,ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు. సెప్టెంబర్ 2 న ధర్మారం, జూలపల్లి,ఎలిగేడు సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ ,పెద్దపల్లి సెప్టెంబర్ 3న రామగుండం, అంతర్గాం, పాలకుర్తి ,రామగిరి కమాన్ పూర్ ,మంథని, ముత్తారం మండలాల విద్యార్థులు హాజరు కావాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్ఎస్ ప్లాజాలో సామూహిక కుంకుమ అర్చన

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 30 నిజం న్యూస్ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్.ఎస్. ప్లాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సామూహిక కుంకుమ అర్చన లో పాల్గొన్న మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ పూజల అనంతరం మహిళలకు ప్రసాదం, పసుపు, కుంకుమను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు ఆర్ఎస్ ప్లాజా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఎల్లంపేట గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం గ్రామ కార్యదర్శి తాడూరి వీరెంకులు డిమాండ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 30 నిజం న్యూస్ మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలనూ పరిష్కరించాలని, గ్రామంలోని ఐదో వార్డులో డ్రైనేజీ సైడ్ కాల్వ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని తెలియజేశారు, తక్షణమే మరమ్మతులు చేయాలని అదేవిధంగా మరిపెడ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన మన గ్రామానికి, వీధిలైట్లు కూడా సక్రమంగా లేవు అని వాపోయారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా దోమల మందు ప్రతి నెలకు మూడుసార్లు స్ప్రే చేయాలని తెలియజేశారు, ప్రభుత్వం కేంద్రీకరించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే



సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేసి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల పురుషోత్తం తాడూరి యాకయ్య, తాడూరి సతీష్, వెంకన్న, చెన్నబోయిన లాలయ్య, సత్యం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

తొర్రూరు ఆగస్టు 30(నిజం చెపుతాం) తొర్రూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డిస్ట్రిక్ట్ చీఫ్ సెక్రెటరీ లయన్ మార్గం ప్రభాకర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హన్మకొండలోని భీమారంలో ఉన్న లార్డ్స్ వృద్ధాశ్రమంలో గల 40 మంది వృద్ధులకు ఒక రోజు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తొర్రూరు లయన్స్ క్లబ్ నిర్వాహకులు అవసరార్థులు ఎక్కడ ఉన్న అక్కడికి వచ్చి సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. లైన్స్ క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ రీజియన్ 3 ఆర్సి దుస్స శివ శంకర్, తొర్రూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి వజినపల్లి




శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 108 సేవలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఇద్దరికీ స్టార్ ఈఎంటీ అవార్డ్స్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 30: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 108 నియోనేటల్ అంబులెన్సు సేవలో పని చేస్తున్నటువంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మకంటి సతీష్ కి, అలాగే రేగొండ మండలంలోని 108 అంబులెన్సు లో పనిచేస్తున్న రుషాని శంకర్రావు కి 108 అంబులెన్సు సేవలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు గాను జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ వారి ప్రతిభని గుర్తించి వీరిద్దరికీ హనుమకొండ లో జరిగిన ఈఎంటీ రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో హనుమకొండ డిఎంహెచ్వో అప్పయ్య చేతుల మీదుగా స్టార్ ఈఎంటీ అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్, ఇన్చార్జ్ గజేంద్ర మరియు 108



సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలను బేఖాతారు చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 30: భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సర్వే నెంబర్ 318/బి 318/%ఎ 318/ఇ/% లో అక్రమంగా నిర్మించబడిన తాటిపల్లి సత్యనారాయణ రాజబాబు భవనము పై నేను 26/08/2025 రోజున గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయస్థానాన్ని ఆశ్రయించి అట్టి భవనం అక్రమం భూపాలపల్లి జిల్లా ఏరియా పూర్తిగా సింగరేణి ప్రాంతము ఇక్కడ ఓపెన్ కాస్ట్ మైన్స్ వల్ల బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా భూపాలపల్లిలో ఉ ండబడిన భవనాలు అదులుతూ పగుళ్లు తేలుతున్నాయి మరియు 5 ఇంక్లైన్, 6 ఇంక్లైన్ భూమి లోపల తవ్వకాలు జరిపి భూమిలో పట్టుకోల్పోయిన సందర్భంగా ఇక్కడ అధిక ఫ్లోర్లతో భవనాలు నిర్మించబడితే కుప్పకూలి పోయి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉ న్నదని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే న్యాయస్థానం, మున్సిపల్ కమిషనర్ భూపాలపల్లి కి టౌన్ ప్లానింగ్ అధికారి భూపాలపల్లి కి ఇట్టి భవనాన్ని తక్షణమే సీల్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర న్యాయస్థానము ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ ఆదేశాలను మున్సిపాలిటీ కార్యాలయం మరియు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి ఉల్లంఘించి 2025 ఆగస్టు 26వ తారీకు వరకు డి ఎం ఏ యాప్ లో రెసిడెన్షియల్ భవనం గా ఉన్న భవనాన్ని 2025 ఆగస్టు 28వ తారీకున పూర్తిగా కమర్షియల్ భవనంగా మార్చి మరియు అనధికారికంగా మున్సిపాలిటీ కార్యాలయం అట్టి భవనం ఓనర్ తో కుమ్మక్కై పోయి సీల్ చేయకుండా భవనం ఓనర్ కు సెల్లార్ లో ఉన్న రూములను కూల్చివేయాలనీ నీకు ఏం సపోర్ట్ కావాలన్నా నేను చూసుకుంటాను అని మున్సిపాలిటీ కార్యాలయానికి సంబంధించిన ఒక ముఖ్య అధికారి సమాచారం ఇచ్చినట్టు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల ద్వారా తెలిసినది. కావున నేను మున్సిపల్ కమిషనర్ భూపాలపల్లి ని



మరియు అడిషనల్ కలెక్టర్ భూపాలపల్లి లోకల్ బాడీ వారిని డిమాండ్ చేస్తా ఉన్న, రాష్ట్ర న్యాయస్థానం ఆదేశాల మేరకు తక్షణమే తమరు స్పందించి అనధికారికంగా నిర్మించబడిన ఫ్లోర్లను మరియు ప్రక్కన్ని సీల్ చేయాలని న్యాయస్థానాన్ని గౌరవించాలని అట్టి భవన ఓనర్ కు పూర్తిస్థాయిలో సహకరించబడుతున్న సంబంధిత ముఖ్య అధికారి అయిన అధికారిని గుర్తించి అట్టి అధికారిని బదిలీ చేయకుండా సస్పెండ్ చేసి బైండోవర్ చేయాలని మరి ఏ ప్రభుత్వ కార్యాలయ అధికారులు ఇటువంటి అక్రమాలకు పాల్పడకుండా జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ మరియు జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి సమచిత ఉన్నత స్థాయి అధికారులు చూడాలని, ఇట్టి అక్రమ నిర్మాణాలపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవచూపి సంబంధిత ఆదేశాలు ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్కు జారీ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నా అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్కే సాగర్ అన్నారు.

# వీధి దీపాలు లేక కాలనీలు చీకటిమయం

**- వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలి**

**- సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,ఆగస్టు,30 (నిజం న్యూస్ శనివారం రోజు మానుకోట పట్టణంలో అనేక వార్డులలో వీధి దీపాలు వెలుగక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ డి ఈ గారికి వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు మాట్లాడుతూ మానుకోట పట్టణంలోని 5 వ వార్డులో ఎల్బీనగర్ లో వీధి దీపాలు లేక ఎద్ద రేణుక ను నిన్న రాత్రి పాము కరిచిందని, ఆమె ప్రాణప్రయస్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు, పట్టణంలోని అనేక వార్డులలో వీధిలైట్లు రాక నెలలు కావస్తున్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది వీధిలైట్లను అమర్చటలో జాప్యం చేస్తున్నారన్నారు, గతంలో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో ఎలాంటి కొరత లేకుండా వీధిలైట్లు అమర్చారని, మున్సిపల్ గా అయినప్పటికీ ప్రైవేటు వ్యక్తి కాంట్రాక్ట్ ఇవ్వడం వలన రేపు మాపు అని కాలయాపన చేస్తున్నారన్నారు తక్షణమే మున్సిపల్ సిబ్బంది స్పందించి పట్టణంలోని అన్ని వార్డులలో వీధిలైట్లు అమర్చాలని కోరారు, వీధిలైట్లు అమర్చని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని నిర్బంధం చేస్తామని హెచ్చరించారు, ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ కౌన్సిలర్ శాగంటి భాగ్యమ్మ, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, తోట యాకన్న, దామర్ల మల్లేష్ శాగంటి వీరన్న, భూపతి సీతారాములు, బానోత్ శ్రీను, ఎద్ద ఉపేందర్, నాగన్న, విజేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు పై ఫోకస్..!

**- గ్రామాల్లో అనుచరుల ద్వారా ఓటర్ జాబితాల పరిశీలన**

**- రిజర్వేషన్లపై నేతల గుబులు**

**- స్థానిక ఎన్నికల్లో పట్టు కోసం ప్రయత్నాలు**

**- పల్లెల్లో రగులుతున్న రాజకీయ వేడి**

నాగారం ఆగస్టు 30. నిజం చెపుతాం..స్థానిక సంస్థల ఎన్నికలపై నేతలు నజరు పెట్టారు. ముసాయిదా ఓటర్ జాబితాలపై ఆరా తీస్తున్నారు. తమ అనుచరులతో వార్డుల వారిగా ఓటర్ జాబితాను పరిశీలిస్తున్నారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితా అధికారులు ప్రకటించారు. గ్రామాలలో నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించడంతోపాటు, వార్డుల వారిగా అభ్యంతరాలు స్వీకరించి, ఓటర్ జాబితాను ప్రకటించనున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్,బీఆర్ఎస్ బీజేపి, బీఎస్పీ, కమ్యూనిస్టు,పార్టీల నేతలు సైతం



ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పల్లెల్లో ఓటర్ కోసం అన్వేషణ అప్పుడే మొదలుపెట్టడంతో రాజకీయ వేడి క్రమంగా రాజుకుంటుంది

# సిసి రోడ్లు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 30 నిజం చెపుతాం (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన గ్రామంలో అభివృద్ధి చేస్తామన్నారు అందులో భాగంగా ఈరోజు సి ఆర్ ఆర్ నిధుల నుండి 80 లక్షల రూపాయలు సిసి రోడ్లకు శాంక్షన్ చేయటం జరిగింది పాత సెంటర్ దగ్గర నుండి గ్రామపంచాయతీ వరకు సిసి రోడ్లు పోయడం జరుగుతుంది అలాగే ఊర్లో పాడిన రోడ్లను మరి కొన్ని పోయడం జరుగుతుంది మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మన గ్రామానికి 277 ఇందిరమ్మలు ఇచ్చి అలాగే సిసి రోడ్లు రోడ్లకు ఇంకా మరిన్ని నిధులు తెచ్చి తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ



ముడెం గోపిరెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ బుసుపెల్లి మల్లారెడ్డి నక్క వేణుగోపాల్ షేక్ మౌలానా చక్కర రాంబాబు రెడ్డి మరియు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శించిన మండల తహసీల్దార్ ఎంపీడీవో



జన్నారం,ఆగస్టు 30,(నిజం చెపుతాం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం,బాదం పెల్లి,చింతగూడ గ్రామాలను శనివారం ఉదయం జన్నారం మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి,ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ సందర్శించారు.గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇటు కడెం ప్రాజెక్టు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి కొన్నివేల క్యూ సిక్కుల నీటిని గోదావరికి వదలడంతో గోదావరి పరివాహ ప్రాంతాలలో ఉన్న వరి పొలాలు పత్తి చేనులు పామ్ ఆయిల్ తోటలు నీట మునిగి రైతులు చాలా నష్టపోయారు.అందువల్ల ఈరోజు ఈ గ్రామాలన్నింటిని తిరిగి సందర్శించారు. నష్టపోయిన రైతులకు వారు ధైర్యం చెప్పారు.గోదావరి నీరు తగ్గుముఖం పట్టిన వెంటనే జన్నారం మండల ఏవో సంగీత పర్యటించి నష్టపోయిన వాటన్నింటిని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని ప్రభుత్వం తప్పకుండా మిమ్ములను ఆదుకునే విధంగా పై అధికారులు దృష్టికి మేము తీసుకెళ్లి మీకు నష్టపరిహారం అందిస్తామని మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తేజ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు**

తల్లాడ ఆగస్టు 30 (నిజం చెప్తాను) ఈరోజు తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామమునందు దాతలు తేల్లూరి తేజశ్రీ అండ్ భానుతేజ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ ఉమెన్స్ వింగ్ డాక్టర్ యనుమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్నఏసు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మోదుగు జయరాజ్ ముస్తఫా మునుకూరు అప్పిరెడ్డి వారి సమక్షంలో ఈరోజు 22 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమము చేయడం



జరిగినది 22/10/2002/నుండి ప్రతి సంవత్సరము తేజ పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేయడం జరుగుతున్నది ఈ సంవత్సరము వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది వృద్ధులు వికలాంగులు, అనాథల పెద్దల ఆశీస్సులతో రాబోయే రోజులలో కూడా ఇలాంటి మంచి కార్యక్రమములు చేయటానికి మంచి ఆరోగ్యం మంచి మనసు మాకు దేవుడు ఇవ్వాలని కోరుకుంటూ ఉన్నాము అదేవిధంగా హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ద్వారా కూడా సహాయ సహకారాలు చేయటానికి మేము ముందుకు వెళ్లే విధంగా మాకు దేవుడు మంచి ఆరోగ్యము ఇవ్వాలని కోరుకుంటూ ఉన

# వరద నష్టం నివారణ చర్యలు త్వరితగతిన చేపడతాం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 30 (నిజం చెపుతాం)జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఏర్పడిన వరద నష్టాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సోన్ మండలంలో పర్యటించారు. ఇటీవల వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వలన జరిగిన నష్టాలనుఅధికారులు ఇప్పటికే నష్ట నివారణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పంట నష్టం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశుకాపరులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్



కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన...

**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న యేసు...**

తల్లాడ ఆగస్టు 30 (నిజం చెప్తాను) ఈరోజు తల్లాడ మండలం బిల్లుపాడు హై స్కూల్ నందు చట్టాలపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయటం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేల్లూరి చిన్న ఏసు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ మరియు మా రత్నమ్మ స్వచ్ఛంద సేవ సమస్త అధ్యాపకులు ఇసనపెల్లి శ్రీనివాస్ మరియు స్కూల్ హెచ్ఎం అద్దంకి జోసెఫ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో ఈ యొక్క అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సు ముఖ్యంశం పోక్సో చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్యవివాహ చట్టం




బాల కార్మికుల చట్టం విద్యాహక్కు చట్టం తదితర చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది యొక్క సదస్సుకు అవకాశం ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూఉన్నాము ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్

# యువత సమాజం పట్ల బాధ్యత గా ఉండాలి

తలమడుగు ఆగస్టు 30( నిజం చెపుతాం ప్రతినిధి ): యువత సమాజం పట్ల బాధ్యత యుతంగా మెలగాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఐండ్ల శశికాంత్ అన్నారు శనివారం కూచులపూర్ గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ రాజ్ మోహన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమర్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని తమ హక్కుల కోసం ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఏ సమస్య ఉన్న దాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తుందని తెలియజేశారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంబంధించి పంట నష్టాన్ని సర్వే చేయించి రైతులకు నష్టపరిహారాన్ని అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ శశికాంత్ మాట్లాడుతూ ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రాజకీయ హక్కులను ప్రజలకు న్యాయపరమైనటువంటి హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలన్నారు అంబేద్కర్ స్ఫూర్తితో యువత విద్యలో రాణించాలి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు కళాశాల విద్యార్థులు విద్య మీద దృష్టి పెట్టాలని సమాజం పట్ల




బాధ్యత యుతంగా వ్యవహరించాలని ఆ తల్లిదండ్రులను గౌరవించాలని సత్ప్రవర్తనతో మంచి పేరు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని దాన్ని పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా నాయకులు కే సత్యనారాయణ ఆర్ఐ రోహిదాస్ మాజీ సర్పంచ్ దేవరావు దేవన్న దీపక్ రమాకాంత్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ వ్యవస్థని.. నాశనం చేస్తున్న కాంగ్రెస్..
# -రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్.. ఓటమి ఖాయం

**-ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ.. తమ ఐక్యత సత్తా చాటాలి..**

**- బీఎస్పీ మండల అధ్యక్షులు.. కొండ కౌశిక్**

చర్ల ఆగస్టు 30( నిజంచెపుతా)చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం శనివారం బిఎస్పి పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను సర్వనాశనం చేస్తుందని ఈ చర్యలను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని విమర్శించారు గ్రామస్థాయిలో నిధులు లేక పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని పరిపాలన భారం పూర్తిగా కార్యదర్శులు అధికారులపై పడుతుందని ఆరోపించారు నిధులు లేక గ్రామంలో వర్షాకాలం అయినప్పటికీ బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదని క్రిమిసంహారక రసాయనాలు పిచికారి చేసే పరిస్థితి లేదని పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేటువంటి పరిస్థితులు లేదని ఆరోపించారు అంతటికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్టుగా ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ లేనట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అని విమర్శించారు ప్రజా సమస్యల పరిష్కరించలేని విధంగా ఉ



న్నటువంటి కాంగ్రెస్ విధానాన్ని ప్రజలు గుర్తించాలని బహుజనులను రాజ్యాధికారంలోకి తీసుకురావాలని బహుజనుల అభివృద్ధి కోసం బహుజనులకు సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారానే ఈ సమస్యను పరిష్కారం అవుతాయని ప్రజలు గుర్తించాలని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు తమ కోసమే ఏర్పాటైనటువంటి బీఎస్పీని ఆదరించాలని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీఎస్పీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, చర్ల మండల కోశాధికారి ఎస్కే. జహీరుద్దీన్ భాష చర్ల సెక్టార్ కార్యదర్శి అయినవల్లి శ్రీను, పార్టీ చర్ల మండల నాయకులు చెన్నం పవన్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం

తలమడుగు ఆగస్టు 30( నిజం చెపుతాం ప్రతినిధి): ముఖ్యమంత్రి ప్రజా పాలనకు ఆకర్షితులు అయ్యి కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు పలువురు తెలిపారు శనివారం తలమడుగు మండలం పల్లి(కే) గ్రామానికి చెందిన10 మంది బిఆర్ఎస్ నాయకులు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం అభివృద్ధి చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు పల్లి కే లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా ఇస్తామని అలాగే గ్రామాభివృద్ధికి తన వంతు సాహాకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆడె గజేందర్ హామీ ఇచ్చారు పల్లికి చెందిన చింతలపల్లి లింగారెడ్డి కళ్లెం భూమారెడ్డి ఆశారెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షుడు పెద్ద స్వామి రజక సంఘం అధ్యక్షుడు అశోక్ మాల సంఘం అధ్యక్షుడు రమేష్ మాధవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ



కార్యక్రమంలో జెడ్పిటిసి మాజీ సభ్యులు గోక గణేష్ రెడ్డి బొల్లారం బాబన్న మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్, రాజారెడ్డి పోతారెడ్డి సంజీవ్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రావిడ్ గుడ్ బై...

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ది వాల్‌గా పేరుగాంచిన రాహుల్ ద్రవిడ్ ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్‌తో తన అనుబంధాన్ని ముగించాడు. జట్టు హెడ్ కోచ్‌గా కేవలం ఒక్క సీజన్ మాత్రమే పనిచేసిన అనంతరం ద్రావిడ్ ఈ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు శనివారం రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ప్రకటించింది. 2025 ఐపీఎల్ సీజన్‌లో జట్టు పేలవమైన ప్రదర్శన కనబరచడమే ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. గత ఏడాది భారత జట్టు హెడ్ కోచ్ పదవీకాలం ముగిసిన తర్వాత ద్రవిడ్ రాజస్థాన్ రాయల్స్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. అయితే, ద్రావిడ్ మార్గనిర్దేశంలో జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. 2025 సీజన్‌లో ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ద్రావిడ్ తన పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు.

# భారత్ దాడికి పాకిస్థాన్ తోకముడిచిందిలా..

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ వెల్లడించారు. కేవలం 50 కంటే తక్కువ ఆయుధాలను ఉపయోగించి పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించేలా చేశామని ఆయన తెలిపారు. మూడు నెలల క్రితం జరిగిన ఈ ఆపరేషన్ వివరాలను ఆయన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్‌లో పంచుకున్నారు. యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే కానీ, దానిని ముగించడం చాలా కష్టమని తివారీ వ్యాఖ్యానించారు. భారత వాయుసేన ముందు ఎన్నో లక్ష్యాలు ఉన్నప్పటికీ, చివరికి అత్యంత కీలకమైన తొమ్మిదింటిని ఎంచుకుని దాడులు నిర్వహించినట్లు తెలిపారు. "కేవలం 50 లోపు ఆయుధాలతో సంఘర్షణను ముగించగలగడం మాకు అతిపెద్ద విజయం" అని ఆయన అన్నారు. భారత సైన్యానికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఏసీసీఎస్) వల్లే ఒకేసారి దాడి, రక్షణ చర్యలు సమర్థంగా చేపట్టగలిగామని వివరించారు. ఈ ఆపరేషన్ కోసం భారత ప్రభుత్వం తమకు మూడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తివారీ గుర్తుచేశారు. శిక్షాత్మక చర్య కఠినంగా, స్పష్టంగా కనిపించాలని, భవిష్యత్తులో దాడులకు పాల్పడకుండా పాకిస్థాన్‌కు బలమైన సందేశం పంపాలని, ఆపరేషన్ నిర్వహణలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు.నియంత్రణ రేఖ వెంబడి నాలుగు రోజుల పాటు క్షిపణి దాడులు, డ్రోన్ల చొరబాట్లు, ఫిరంగి దాడులతో భారత్ విరుచుకుపడింది. మే 10వ తేదీ

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పని ప్రదేశంలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి






**- చట్టాలు ప్రజా ప్రయోజనార్ధం ఉంటాయి వాటిని దుర్వినియోగం చేయరాదు.**

**-జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 30(నిజం చెపుతాం)మహిళలందరికి పని ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని,మహిళలు,పిల్లలు,కార్మికులు ప్రజలందరి ప్రయోజనార్ధమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని అంతటి గొప్ప చట్టాలు మనకు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు.శనివారం రోజు ఆక్షన్ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో జరిగిన ఇంటర్ఫేస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మహిళలందరికి రక్షణ కోసం,అభివృద్ధి,సాధికారత కోసం అనేక చట్టాలు పాలసీలు ఉన్నాయని వీటన్నింటి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోష్ చట్టం 2013 క్యాంపెన్ లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు మనజిల్లాలో జరుగుతుండటం ఇందుకోసం ఆక్షన్ఎయిడ్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.పోష్ చట్టం నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని సంస్థల్లో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేస్తున్నమని ఇందులో ఇప్పటికే సుమారు నూటయాభైకి పైగా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు.ఆశా వర్కర్లందరు గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు.జిల్లాలలో ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని ప్రతీ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర నుండి మొదలు జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు మాట్లాడుతూ...పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలని ఇందుకోసం అంతర్గత మరియు స్థానిక కమిటీలు బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.ఈఅవగాహన కార్యక్రమంలో ఆక్షన్ఎయిడ్ అంతర్గత కమిటీ సభ్యురాలు,వందన మాట్లాడుతూ...దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా ఆక్షన్ఎయిడ్ వంద మిలియన్ మహిళలకు ఈచట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నదని,ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా అసంఘటిత రంగ మహిళా కార్మికుల సంక్షేమం,సాధికారత,అభివృద్ధి మరియు రక్షణను కాంక్షిస్తూ ఆక్షన్ఎయిడ్ పని చేస్తున్నదని తెలిపారు, సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్,హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.మనోహర్,డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యశోద,ఆశా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వీణ,సిడిపిఓలు శైలజ,జ్యోస్నా,స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల,డీ.ఎల్.ఎస్.ఏ అడ్వకేట్స్ రాజశేఖర్ ప్రసంగించగా ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు రమేష్,భూమిక,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి యశోద,హర్షసఖి సెంటర్ ప్రతినిధులు,వివిధ శాఖల అంతర్గత కమిటీ సభ్యులు పిలుపు జనార్ధన్ సామాజిక సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్,రమేష్ కోటి,అందే సాయి పాల్గొన్నారు.

# " గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి"

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో గ్రామపంచాయతీ కార్మిక వేతనాలు పెంచే ప్రభుత్వం ఉద్యోగ గుర్తించాలి.రాష్ట్ర అధ్యక్షులు దాసు.రాష్ట్రంలో ఉన్న 50వేల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి, ఉపాధి భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు.దాసు.రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కార్మిక లోకానికి దాసు పిలుపునిచ్చారు.ఆర్మూర్ పట్టణంలో 30 ఆగస్టు 2025 తేదీన ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు.శ్యామ్సన్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దాసు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు.సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తేదీన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన, నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.స్వతంత్ర భారతంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా, ప్రైవేటు వ్యక్తులకు అమ్మి వేయడం దుర్మార్గమని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఉపాధి భద్రత,నిత్యవసర సరుకుల ధరల నియంత్రణ,స్వదేశీ జపం చేసి,నేడు కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.2011 జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీలు ఉద్యోగ , సిబ్బందిని నియమించారని, 2024 జనాభా ప్రకారం ఉద్యోగ సిబ్బందిని నియమించాలని,పని భారాన్ని తగ్గించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.కనీస వేతనం 26,000, కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్వచ్ఛభారత్ లో అగ్రభాగాలను ఉన్న పంచాయతీ మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాల పరిస్థితి పరిగణలోకి తీసుకొని హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లో కనీస వేతనాల జీవోలు విడుదల చేయకుండా,కార్మిక వ్యతిరేక విధానాన్ని అవనందిస్తున్నారని ఆయన అన్నారు.పాలకులు మారిన కార్మికుల బ్రతుకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఆయన తెలిపారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,రాష్ట్రంలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని,జిపి మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలని దాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పట్టి పని చేస్తున్న సఫాయి కార్మికుల జీవితాలను నిండు మనసుతో రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.పంచాయితీ కార్మికులకు సామాజిక చట్టాలను అమలు చేయాలని,సమస్యలను వెంటనే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి పూనుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దాసు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.జేపీ గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి.అబ్దుల్, నాయకులు దాల్మల్ కి పోశెట్టి, సొప్పరిగంగాధర్,పల్నాటి సాయిలు,నరాటి లక్ష్మణ్,చిన్న గంగాధర్,అంక్సాపూర్ నరసయ్య,ఈదుల గంగమని, చెంచు వెంకవ్వ,షాపురం పోశెట్టి,చిట్టిబాబు, , పాల్గొన్నారు.





# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం డిమాండ్

ఆలేరు ఆగస్టు 30 (నిజం చెపుతాం) ఆలేరు మండల వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.శనివారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని లో లెవెల్ కాజ్‌వేలను హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చాలని, ఆలేరు కొలనుపాక, ఆలేరు మంతపురి రహదారులపై వంతెనల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.20,000 చొప్పున నష్టపరిహారం అందించడంతో పాటు రైతులకు యూరియా కొరత తొలగించాలని అన్నారు.అలాగే గుండ్లగూడెం పెంబర్తి గేటు వరకు పాత జనగాం హైవేను వెంటనే మరమ్మత్తు చేయాలని,ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు క ల్పించాలని , ఆ ల ే ం ం సాయిగూడెం,మదనపల్లి,కొల్లూరు,తూర్పుగూడెం,గొలను కొండ వరకు బీటీ రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి అంటువ్యాధులను అరికట్టాలని,కోతులు కుక్కల బెడద తొలగించడానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని,అర్హులైన వారికి గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,భూభారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించాలని,త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ సమస్య తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు జూకంటి పౌలు,పిక్క గణేష్,సత్యరాజయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,మండల కమిటీ సభ్యులు చౌడబోయిన యాదగిరి,సీనియర్ నాయకులు గ్యార భాస్కర్,చెక్క పరుశరాములు,కొండం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 30 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో పలు మండలాల్లో పంట పొలాలు నీట మునిగాయి.శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు నిర్మల్ నియోజకవర్గంలోని లక్ష్మణచందా మండలం మునిపల్లి, చింతల్ చాంద గ్రామాల్లో పర్యటించారు.రైతులతో మాట్లాడారు. రైతులు ఎంతో కష్టపడి సాగు వేసిన వరి,మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ ఇతర పంటలు భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్నాయని, వందల ఎకరాల్లో వరద నీరు చేరి పాడైపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలతో కరెంట్ సమస్యలు, రవాణా అంతరాయం, గ్రామీణ రహదారులు దెబ్బతినడం, గృహాలు కూలిపోవడం, పలు చెరువులు పొంగిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. శ్రీహరి రావు జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి స్థానిక పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్, మరియు అధికారులతో మాట్లాడి తక్షణమే పంటల నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వము తక్షణమే నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందిస్తుందని అన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పంటల పరిస్థితి పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మునిపెల్లి గ్రామంలో మహిళలతో మాట్లాడారు. ఉప్పొంగి ప్రవేశించిన గోదావరిలో చిక్కుకొని బయటకు వచ్చిన పశువుల కాపరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమరెడ్డి అబ్దుల్ ఆది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొద్నాల రాజేశ్వర్,మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, సాగర్ రెడ్డి, భుజంగా శ్రీనివాస్ రెడ్డి,ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్,నరేష్ రెడ్డి, కాలగిరి గంగారెడ్డి,బూరాజ్,శ్రీనివాస్,మహేందర్, నిమ్మ సాయన్న, లింగారెడ్డి గంగాధర్ గౌడ్,జీషాన్ అలీ, సామ వికాస్ రెడ్డి, అమృత్ తదితరులు ఉన్నారు,



# ఫ్రెషర్స్ పార్టీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

హుజూర్ నగర్ ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్ ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డిఫ్రెషర్ పార్టీ తో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ బాలు ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెషర్స్ పార్టీలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించడం బాధ్యత అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,నిత్య కృషితో లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థులు మారాలన్నారు.అనంతరం విద్యార్థుల చేత రూపొందించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# సమాజంలో పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన సదస్సు

హుజూర్ నగర్ ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్ స్థానిక పాఠశాల అయినటువంటి పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో సమాజంలో బాలికలపై జరిగే అత్యాచారాలు ఆకృత్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ సి టీం నుండి హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల నాగేంద్రబాబు పాల్గొన్నారు . అనంతరం హెడ్ కానిస్టేబుల్ కవిత గారు మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే ప్రతి సమస్యను శారీరకంగా, మానసికంగా ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ప్రతి బాలిక తయారవ్వాలని ప్రతి సమస్యకు ఎదురు నిలబడి ఆడపిల్లలన్నీ రంగాలలో రాణించి తమ ప్రతిభను కనబరచాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు .సత్ప్రవర్తన లేకపోతే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందో వివరించారు. అనంతరం పాఠశాలలో ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. విద్యార్థిని, విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించడం జరిగినది. పోషక విలువలు లేని కలుషిత ఆహారాన్ని పరిమితి లేకుండా తిని అనారోగ్యాల బారిన పడవద్దని పోషక విలువలు కలిగిన కూరగాయలు, చిరుధాన్యాలు ,పండ్లు ,పాలు వంటివి తింటూ ఆహారం గురించి తెలుసుకొని ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మురుగన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# పదో వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్ పదో వార్డులో పాత రెడ్డి బజార్లో గణేష్ మండపం వద్ద మహన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టి సి జాతీయ కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానానికి సహకరించిన దాతలు రెడబోతు రాజశేఖర్ రెడ్డి పద్మ ని విగ్రహ దాత దేవరం నాగిరెడ్డి బిక్షపతిని సన్మానించినారు. కార్యక్రమ నిర్వాహకులు చిట్యాల అమర్ నాథ్ థ్ రెడ్డి గుండా ఫణి కుమారి రాంరెడ్డి దేవరం పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిధులను సన్మానించినారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల మల్లయ్య జక్కుల వీరయ్య సింగిల్ విండో చైర్మన్ నరేందర్ గారు నాయకులు మేళ్లచెరువు ముక్కంటి బెల్లంకొండ గురవయ్య సలికంటి జానయ్య చప్పిడి సావిత్రి సైదా నాయక్ కోలాపుడి యోహాన్ కమిటీ సభ్యులు దేవరం రామ్ రెడ్డి దేవరం శ్రీనివాస్ రెడ్డి దేవరం రామ్ రెడ్డి దేవర పుల్లారెడ్డి దేవారం సంజీవరెడ్డి నాతాల వెంకట్ రెడ్డి బొబ్బిలి అనంతరెడ్డి దేవరం నాగిరెడ్డి మొదలవారు పాల్గొన్నారు.





# అందుకే సావిత్రి అందరికీ గుర్తుంది: తనికెళ్ల భరణి

రచయితగా .. నటుడిగా తనికెళ్ల భరణికి మంచి పేరు ఉంది. దర్శకుడిగా కూడా తన మార్క్ చూపించిన వారాయన. అలాంటి భరణి తాజాగా 'ఇస్మార్ట్ శివ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన కెరియర్ కి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "ఎస్వీ రంగారావు .. సావిత్రి .. సూర్యకాంతం .. వంటి మహామహులు నాటకాల నుంచే ఇండస్ట్రీకి వచ్చారు. అలాంటి నాటకాల నుంచే నేను రావడం నా అదృష్టంగా భావిస్తూ ఉంటాను" అని ఆయన అన్నారు. "సావిత్రి దారు అనవసరంగా దానధర్మాలు చేసి చివరి రోజులలో ఇబ్బంది పడ్డారని చాలామంది చెప్పుకుంటారు. దానం చేయడమనేది సావిత్రి గారికి సహజంగా వచ్చిన లక్షణంఅది మానేస్తే బాగుండేది అనుకోవడం కరెక్ట్ కాదు. మనిషన్నాక దానధర్మాలు చేయాలి. దానధర్మాలు చేయడం వలన సాయవిత్రి గారేమీ పాడైపోలేదు .. చరిత్రలో మిగిలిపోయారు. నలుగురిలో గుర్తుండిపోయారు. తప్పు ఎవరిదీ అంటే ఆమెను మోసం చేసినవారిది" అని చెప్పారు.

# మర్యాదపూర్వకంగా అధికారులను కలిసిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్





బోనకల్ ఆగస్టు 30 నిజం చెపుతాం మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ మధిర ప్రభుత్వం అధికారులు తాసిల్దార్ రాంబాబు,పట్టణ పోలీస్ స్టేషన్ టౌన్ %ూనూ% డి. రమేష్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మధులను మర్యాద పూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా అధికారులు నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలకు జి వి, అరుణ్ ల తో పాటు నూతన కమిటీ సభ్యులందరికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని ముఖ్యంగా గంజాయి రవాణా లాంటి వాటిని అరికట్టేందుకు జర్నలిస్టులు మీ వంతుగా సహకరించాలని సిఐలు సూచించారు. మీ ప్రెస్ క్లబ్ కు మా వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస రావు, కోశాధికారులు కాకరపర్తి శ్రీనివాసరావు, ఎడవల్లి శ్రీధర్, ప్రచార(సహాయ)కార్యదర్శి అర్జున్,ఉపాధ్యక్షులు వంగూరు గోపి, లిక్కి రవీందర్, సహాయ కార్యదర్శి సుధీర్ , బాణాల రామకృష్ణ,వాసు, మహంకాళి శ్రీనివాసరావు, ,చారు గుండ్ల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



భద్రాచలం ఆగస్టు 30(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల మారుతీ నగర్ ఆయుష్మాన్ భరత్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హేచ్ మానసఆధ్వర్యంలోపస్థానిక వికాస్ డఫ్ అండ్ డం పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులకుపఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ మానస మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు గురించి జాగ్రత్త వహించాలని, వాటి లక్షణాలు ఎలా ఉంటాయోపటివారికీ అర్థం అయ్యేలా వివరించారు. పాఠశాలలోపఉన్న విద్యార్థులకు, అధ్యాపకులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రమణ, ఏ ఎన్ ఏం బాలనాగమ్మ, ఆశ వర్కర్ సుజాత, పాల్గొన్నారు.

# పోలికేపహాడ్ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి..

**- మిట్టకడప యాది చక్రవర్తి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 30 (నిజం చెపుతాం)గోపాల్పేట్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి పోలికే పహాడ్ గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని దళిత నాయకులు మిట్టకడప యాది చక్రవర్తి కోరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు సర్పంచ్ స్థానం ఎస్సి రిజర్వేషన్ కి రాలేదని వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన రాజకీయ రిజర్వేషన్ల అవకాశాలను మా అట్టడుగు జాతులకు అన్యాయం జరుగుతుంది. . గ్రామంలో సామాజిక వర్గంపరంగా చూసిన దళితుల ఓట్ల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాము. మండలంలోని చుట్టుపక్కల అన్ని గ్రామాలలో ఎస్సీ రిజర్వేషన్ వచ్చినప్పటికీ కానీ పోలికే పహాడ్ గ్రామానికి రాకపోవడం గమనహార్యం అని అన్నారు. దీనిని సంబంధిత అధికారులు దృష్టిలో పెట్టుకొని పలికే పహాడ్ సర్పంచ్ మరియు ఎంపీటీసీ స్థానాలను ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కోరుతున్నాము...

# అరిబరి ఓటరు లిస్టు కాకుండా సమగ్ర లిస్టు ఇవ్వండి..





**- బిఆర్ఎస్ పార్టీ విన్నతి మాజీ సర్పంచ్ రమేష్**

ఏదుల మండలం రిపోర్టర్ ఆగస్ట్ 30 (నిజం చెపుతాం)నేడు యంపిడిఒ ఆదేశాల మేరకు అఖిల పక్ష సమావేశంలో ఇచ్చిన ఓటరు లిస్టు చూస్తే చాలా వరకు వార్డుల విభజన సమగ్రంగా లేదు మరియు పేరు లలో చాలా తప్పులు అదేవిధంగా డబ్బులు ఓట్లు తదితర సమస్యలు గుర్తించడం జరిగిందివాటిని సవరించి సమగ్రంగా ఓటరు లిస్టు ఇవ్వాలి అని సమావేశం అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఎంపీడీవో కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్, బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు మహ్మద్, బిఆర్ఎస్ మండల నాయకులు పి అబ్దుల్లా, అద్దం కురుమయ్య,వీరపాగ అశోక్, వెంకటస్వామి, నితీష్,వెంకటయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహం ఇప్పించిన విగ్రహ దాత చింతకుంట కరుణాకర్ రెడ్డి..

ఏదుల మండలం రిపోర్టర్ ఆగస్ట్ 30 (నిజం చెపుతాం) చిర్కపల్లి గ్రామంలో ఎల్లమ్మ బండ దగ్గర ఉన్న గణేశుడు మట్టితో చేయడం జరిగింది. చింతకుంట కరుణాకర్ రెడ్డి విగ్రదాత మొట్టమొదటిసారిగా మట్టి విగ్రహం ఇప్పించడం జరిగింది. మేము కూడా ఇదే మొట్టమొదటిసారిగా పెట్టడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకి గణేష్ దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా ఎల్లమ్మ బండ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పూర్తిగా కోరుకుంటున్నాం.




# ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్పహోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 30, (నిజం న్యూస్)ప్రస్తుతం ఎటువంటి ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీ చేయడం లేదు. దళారులను నమ్మి ఎవరు డబ్బులు చెల్లించ వద్దు.ఉద్యోగాలు ఇప్పిస్తామని,జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో.. నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో.. నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో.. అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని,నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రాండ్ ఓపెనింగ్ కాకినాడ 50 బిల్డింగ్ సెంటర్ నందు 24 కేఫ్ పాటిస్సేర్స్ మోర్ సిప్స్ మోర్ బైట్స్ మోర్ లవ్ ప్రొప్రైటర్ ధనుష్ ...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 30 :కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక భాస్కర నగర్ నందు గ్రాండ్ ఓపెనింగ్ 24 కేఫ్ పాటిస్సేర్స్ మోర్ సిప్స్ మోర్ బైట్స్ మోర్ లవ్ ను నూతనంగా పి.ధనుష్ మరియు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రారంభం చేసినారు.24 కేఫ్ ను ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ , కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తనయుడు మోహన్ కేటీసి విద్యా సంస్థ అధినేత ప్రవీణ్ చక్రవర్తి ,చేయుత రవి, సలాది శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# సొమ్ముల జయమా.... సామాజిక జయమా..

**-నూతన కార్యదర్శా... రమణయ్యపేట పంచాయతీ ... కార్యదర్శి...ఎవరిని వరిస్తుంది...**

**- శాసన సభ్యుల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న కూటమి నాయకులు**




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 30:- నియోజకవర్గంలో రూరల్ మండలంలో ప్రధాన పంచాయతీలలో రమణయ్యపేట పంచాయితీ అత్యంత ప్రాధాన్యత కలిగిన పంచాయతీ.రేపటితో రిటైర్మెంట్ కానున్న గ్రేడ్1 కార్యదర్శి జొన్నాడ నరసింహారావు సుమారు 40000 జనాభా కలిగిన పంచాయతీ, ఐదు సచివాలయాలు తో ఉన్న ఈ పంచాయతీ పై రూరల్ నియోజకవర్గంలో రూరల్ మండలంలో ఎప్పటినుండో పాతుకు పోయిన కార్యదర్శిలు పాగా వేయడానికి ముమ్మర ప్రయత్నాలు.ప్రస్తుతం ప్రత్యేక అధికారి పాలనలో 13 ఏళ్లుగా పంచాయతీ పాలకవర్గం లేకుండా ప్రత్యేక అధికారి పాలనలో నిర్వహిస్తున్న ఈ పంచాయతీ లో ఇన్చార్జిగా అయినా పనిచేయాలని ఆసక్తి చూపుతున్న సమీప పంచాయతీల కార్యదర్శులు అయితే అటు కార్పొరేషన్ లో కలపకుండా ఇటు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఎదురుచూస్తున్న కూటమి నాయకులు తమకు అనుకూలమైన కార్యదర్శిని ఎంపిక చేయాలని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ కి తెలిపినట్టు సమాచారం...రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఎటువంటి పైరవీలకు పోకుండా మేజర్ పంచాయతీ అయినటువంటి రమణయ్యపేట పంచాయతీ కార్యదర్శిగా సామాజిక న్యాయం తో కార్యదర్శి నీ ఎంపిక చేస్తున్నట్టుగా సమాచారం.ఏది ఏమైనా పైరవీలు చేసి,కూటమి నాయకులకు తలనొప్పులు తేకుండా పంచాయతీ సిబ్బందితో రమణయ్యపేట పంచాయతీ కూటమి నాయకులను తనదైన శైలితో కలుపుకొని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే కార్యదర్శిని ఎంపిక చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విలువిద్య క్రీడలో బంగారు పతకం సాధించడం అభినందనీయం- జిల్లా కలెక్టర్పహోయ శ్రీ హర్ష




రామగుండం ఆగస్టు 30, (నిజం న్యూస్) ఆర్చరీ క్రీడాకారిణిని సన్మానించిన జిల్లా కలెక్టర్విలువిద్య క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో..బంగారు పతకం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్హా కోయ శ్రీ హర్ష ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను ప్రశంసించారు.శనివారం జిల్లా కలెక్టర్హాకోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో..హోతన చాంబర్ లో ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడా వేదికగా జరిగిన విన్ని పెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీల్లో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో.. 20 వయసు గల తానిపర్తి చికిత అగ్రశ్రేణి క్రీడాకారులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా నిలిచి భారతదేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గా సరికొత్త చరిత్ర సృష్టించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. తానిపర్తి చికిత సాధించిన విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచి మరింత ఎత్తు అయిన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. క్రీడాకారిణి భవిష్యత్తులో..ఆర్చరీ లో ఒలంపిక్స్ లో కూడా రాణించి భారత దేశానికి,పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈహాకార్యక్రమంలో.. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమెరిశెట్టి తిరుపతి, కుమార్,సుల్తాన్పూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గోన్నారు.

# గీతాంజలిలో ఘనంగా రెడ్ డే వేడుకలు




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 30(నిజం న్యూస్) నర్సంపేట గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఈరోజు ప్రాథమిక విద్యార్థుల కోసం రెడ్ డే సెలబ్రేషన్స్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను ఎరుపు రంగు పండ్లు, కూరగాయలు, బొమ్మలు, బెలూన్లతో అందంగా అలంకరించి ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. రాజేష్ మాట్లాడుతూ ు చిన్న వయసులోనే రంగులు, వాటి ఆకారాల పేర్లు పరిచయం చేయడం ద్వారా విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రైమరీ ప్రిన్సిపాల్ రాధ మేడం విద్యార్థులకు ఎరుపు రంగు ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎరుపు రంగు పండ్లు, కూరగాయలు, బొమ్మల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు కూడా ఎరుపు దుస్తులు ధరించి విద్యార్థులకు మరింత ఉత్తేజాన్ని కలిగించారు. విచిత్ర వేషధారణలలో పిల్లలను చూసేందుకు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దఫ్ఫోడిల్స్ హైస్కూల్‌లో ఘనంగా గ్రీన్ డే వేడుకలు





**- పర్యావరణ పరిరక్షణ సంకల్పంతో విద్యార్థుల చేత చెట్ల నాటకం ప్రిన్సిపల్ జుబేధ ఖాన్**

**- ముఖ్య అతిథి గ పాల్గొన్న చైర్మన్ చింతల నరేందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 30(నిజం న్యూస్)డఫోడిల్స్ హైస్కూల్‌లో ఈరోజు గ్రీన్ డే సెలబ్రేషన్స్ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జుబేదా ఖాన్ ఆధ్వర్యంలో చేపట్టగా, ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ శ్రీ చింతల నరేందర్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.వేదికను ఆకుపచ్చ బెలూన్లు, పూలు, పండ్లు, కూరగాయలు, మొక్కలతో అందంగా అలంకరించి పర్యావరణ స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించారు. చిన్నారులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి వేదికపైకి రావడంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారింది.ఈ సందర్భంగా డైరెక్టర్ నరేందర్ మాట్లాడుతూ ః "ప్రకృతిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ఆకుపచ్చ రంగు జీవనానికి, ఆరోగ్యానికి ప్రతీక. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పచ్చదనంపై అవగాహన పెంపొందించడమే గ్రీన్ డే ఉద్దేశ్యం" అని అన్నారు.ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్ మాట్లాడుతూ ః "డఫోడిల్స్ స్కూల్ విద్యార్థులలో కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా సామాజిక అవగాహన, పర్యావరణ పరిరక్షణపై మమకారం కలిగించేందుకు తరచుగా ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తోందని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆకుపచ్చ పండ్లు, కూరగాయల వేషధారణలతో పాటు చెట్లు, మొక్కలు, ఆకులు ప్రతీకలుగా వేదికపైకి వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొందరు విద్యార్థులు పచ్చదనం ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేయగా, మరికొందరు గ్రీన్ డే థీమ్‌తో పాటలు, నృత్యాలు ప్రదర్శించారు.వేడుకలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి చెట్లను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై పిల్లల ప్రదర్శనలు చూసి ఆనందించారు. ఉపాధ్యాయులు కూడా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగించారు.మొత్తం మీద డఫోడిల్స్ హైస్కూల్‌లో జరిగిన గ్రీన్ డే వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విజయవంతంగా నిర్వహించిన ఒక అద్భుతమైన పర్యావరణ ఉత్సవంగా నిలిచాయి.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి





**- బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 30(నిజం చెపుతాం)సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ...డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్ల నిర్మాణం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న ఇంకా పనులు పూర్తి కాలేదని అన్నారు డ్రా సిస్టం ద్వారా 444 మందికి ఇండ్లను కేటాయించడం జరిగింది.కానీ ఇంకా అక్కడ మౌలిక వసతులు పూర్తికాలేదు దసరా వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి గృహప్రవేశం చేయిస్తామని ప్రభుత్వం చెప్పింది కానీ ఇంకా చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని నీళ్ల సంపు నిర్మాణం,సెప్టిక్ ట్యాంక్,డ్రైనేజ్ సిస్టం,రోడ్ల నిర్మాణం,ఇండ్లకు ఇంకా మైనర్ రిపేరింగ్ పూర్తి కావలసి ఉన్నది ఇందులో పునాది సిమెంట్ ఇటుకలతో నాసిరకంగా కట్టడంతో ఇటుకలు కూలిన పరిస్థితి ఉన్నది ఇప్పుడు జరిగే పనులను నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని హెచ్చరించారు. కొత్త ఇంటి గృహప్రవేశం దసరా వరకు జరుగుతుందని ఇండ్ల లబ్ధిదా రులు ఎదురు చూస్తున్నారు, వారి కల కలగానే మిగిలినది కాబట్టి వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య,కొలుపుల కృష్ణ,పోకల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న సేవా పురస్కారం రమేష్,విశ్వనాథం గౌడ్‌లకు



ఆలేరు ఆగస్టు 30 (నిజం చెపుతాం) హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళా విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న సేవా పురస్కారం అందజేశారు.ఈ పురస్కారాన్ని టీఆర్9 సీఈఓ తూర్పు రమేష్,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి,సీనియర్ జర్నలిస్టు భైరి విశ్వనాథం గౌడ్‌లకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జక్కె వీరస్వామి గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ చేతుల మీదుగా శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా భైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ సమాజ సమస్యలను వెలికితీయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన టీఆర్9 సీఈఓ తూర్పు రమేష్ గౌరవానికి ఈ పురస్కారం లభించిందని తెలిపారు.తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని,బడుగు బలహీన వర్గాలను సైన్యంగా మార్చి గోల్కొండ కోటను పాలించిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు.యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అలాగే బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సముచిత స్థానం దక్కుతుందని,జనగాం జిల్లాలో పుట్టినందుకు గర్వకారణమైన సర్వాయి పాపన్న పేరు జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా గౌడ సంఘ సభ్యులు,మేధావులు,ప్రముఖులు,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దూడల సాగర్ గౌడ్,శంకర్,నల్లగోని బలరాం గౌడ్,శ్రీహరి గౌడ్,పూదరి సంతోష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్ట్ 30(నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో రూపకల్పన చేసిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ డి ఓ సి కార్యక్రమంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో స్టాఫ్ రిపోర్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ఎదురయ్యే సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తారని వారి సేవలు వెలకట్టలేని అని . ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలతో మమేకమై ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్. అనంతరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు అందరూ కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.

## పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి





**- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 30 (నిజం చెపుతాం)శనివారం వనపర్తి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సాదరంగా ఆహ్వానం పలికారు.కలెక్టర్ తో న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్నపిల్లల రక్షణ భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి తో కలిసి నాగవరం శివారులో సర్వే నెంబర్ 200 లో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ప్రతిపాదిత ఆత్మకూరు - పెబ్బేరు బైపాస్ రోడ్డును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి బైపాస్ రోడ్డు అలైన్ మెంట్ ను కొంత మార్చాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు.వనపర్తి జిల్లా జడ్జి యం.ఆర్. సునీత, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, సీనియర్ సివిల్ జడ్జిలు కళార్చన,రజనీ,అశ్విని, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్,ఆర్డీఓ సుబ్రమణ్యం,రోడ్లు భవనాల ఇంజనీరు దేశ్యా నాయక్ తదితరులు హైకోర్టు న్యాయమూర్తి వెంట ఉన్నారు.



## ఇనుప స్థంబాలు వెంటనే తొలగించి సిమెంట్ స్థంబాలు వేయాలి : పన్యాల వెంకటరెడ్డి.




తుర్కపల్లి, ఆగష్టు 30(నిజం చెపుతాం) : భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొప్ప రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగవాన్ బలరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు పన్యాల వెంకటరెడ్డి హాజరు అయి మాట్లాడుతూ భగవాన్ బలరాం రైతుల హక్కుల కోసం, రైతుల సమస్యల పై పోరాడిన వ్యక్తి అని, రైతులు అందరు అయన స్ఫూర్తి తో ముందుకెళ్లాలని మన గ్రామం లో ఇనుప స్థంబాలు ఏవైనా ఉంటే వాటిని వెంటనే తొలగించి సిమెంట్ స్థంబాలు వేయాలని, లూస్ వైర్లు ఉంటే వెంటనే వాటిని సరి చేయాలనీ అన్నారు. ట్రాన్సఫర్మ్ లు కాలిపోయిన రిపేర్ చేయించటానికి ఎవరికీ కూడా రూపాయి కూడా ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్ట్రెటరీ సాధినేని రవీందర్, జిల్లా ట్రెసరేర్ వంగేటి అంజి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధ్యానబోయిన వెంకటేష్, బి.పాపిరెడ్డి, గ్రామ రైతులు డి బాలయ్య, ఎరుకల స్వామి గౌడ్,డి రమేష్,పి రమేష్, పి. నర్సింహులు, కే. నాగరాజు యాదవ్, డి. సత్తయ్య, పి. బాలయ్య,జి బాలనర్సయ్య, ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



**- వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 30 (నిజం చెపుతాం)అప్పయ్య పల్లి గ్రామం లో డిప్యూటీ తాసిల్దార్ చక్రపాణి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, మాదారి భోజరాజు, ఎడవల్లి వీరప్ప, వెంకట్ గౌడ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల చివరి రోజున జరుపుకోవడం జరుగుతుంది ఎస్సీ ఎస్టీల మీద జరిగే అన్యాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఇప్పటికీ ఇంకా ఎస్సీ, ఎస్టీల మీద దాడులు జరుగుతుంటే మా దృష్టికి తీసుకువస్తే చట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అందరూ స్వేచ్ఛ సమానత్వం సోదరా భావం కలిగి ఉండాలని చట్టాలను గౌరవిస్తూ అందరూ కులమత బేధం లేకుండా సోదర భావంతో కలిసి ఉండాలని సూచించారు.ద్యారపోగు వెంకటేష్ వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్.

## స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిఎం పర్సనల్ కవిత నాయుడు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్ట్ 30 (నిజం చెపుతాం ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి జిఎం పర్సనల్ ఐఆర్ %డ%పిఎం కవితా నాయుడు, జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవితా నాయుడు జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ కమ్యూనికేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయ్,జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో కృష్ణా జలాల సంబరం..

దశాబ్దాలుగా కుప్పం ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరింది. కరవు నేలగా పేరుపడ్డ ఈ ప్రాంతానికి హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలు తొలిసారిగా తరలిరావడంతో నియోజకవర్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటించి, ప్రజల ఆనందంలో పాలుపంచుకున్నారు. శనివారం కుప్పం చేరుకున్న ముఖ్యమంత్రి, నియోజకవర్గంలోని చివరి భూములకు నీరందించే పరమసముద్రం చెరువు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అంతకుముందు, కృష్ణా జలాలతో నిండుకుండలా మారిన చెరువును స్థానికుల కోరిక మేరకు ఆయన బోటులో ప్రయాణించి పరిశీలించారు. బోటులో ప్రయాణిస్తూ, ఒడ్డున ఉన్న ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.దశాబ్దాలుగా

## ఎక్సలెంట్ స్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవం





**- ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎక్సలెంట్ హై స్కూల్, మణుగూరు ప్రాంగణంలో జాతీయ క్రీడా దినోత్సవం(29-08-2026)పురస్కరించుకొని ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంలో స్కూల్ కరస్పాండెంట్ ఖాదర్ ప్రిన్సిపల్ యూసుఫ్ డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, సమీనా పాల్గొన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడల ప్రాధాన్యం, ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర, జట్టు భావన మరియు క్రమశిక్షణ గురించి వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందంజ వేయాలని ఆయన సూచించారు.తరువాత విద్యార్థుల మధ్య వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 30 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలలో బీరప్ప గడ్డలో అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎదుల కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, శ్యామ్ బాలు, గణేష్, మార్క శీను, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామ చారి, వారి అసోసియేషన్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## రోడ్లపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలోకి తరలింపు



ఇచ్చోడ ఆగస్టు 30, నిజం చెపుతాం : ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రధానం రోడ్డుపై సంచరిస్తున్న 10 పశువులను గ్రామ పంచాయతీ ఈవో సురేష్ తమ సిబ్బందితో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బంజరు దొడ్డి లోకి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలోకి తరలించామని పశువుల యజమానులు ప్రతి ఒక్కరు తమ పశువులను ఇళ్లలోనే కట్టి వేసుకొని ఉంచాలని కోరారు.ఒకవేళ మొదటిసారి పశువులు రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుందాని యజమాని పశువును తీసుకు వెళ్లడానికి 2000 జరిమానా కట్టవలసి ఉంటుంది రెండవసారి పశువును రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుందనీ ఆ పశువును విడిపించడానికి ఆ పశువు యజమాని 5000 వేలు జరిమానా కట్టవలసి ఉంటుందాని అదేవిధంగా ఒకవేళ మూడోసారి పశువు రోడ్డుపై కనబడితే ఆ పశువును యజమానికి ఇవ్వడం జరిగిందని దానిని ఉన్నతాధికారుల సూచనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై రవీందర్ , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు,..







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 30 (నిజం చెబుతాం)ఉప్పల్ మినిశిల్పారామా లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి నృత్య భారతి గురువు డాక్టర్ పసుమర్తి శేషు బాబు ఆధ్వర్యం లో సంగీత నృత్య ప్రదర్శనలు జరిగాయి. సంగీత కచేరి లో నోటు స్వరం, రాముని మరువకు, భలే ఎలుక సవారీ మొదలైన గీతాలను అన్విత , హంసస్య , అక్షర, నికిత, జస్మితా, శ్రావణి, జీవిక, మేదిని, గౌతమ్ మొదలైన వారు ఆలపించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం ప్రహల్లాద ప్రవేశ దరువు, బ్రహ్మాంజలి, చారుకేశి తిల్లాన, నగుమోము కలవాని, జతిస్వరం, లవకుశధరువు మొదలైన అంశాలను అనన్య, హయతి, మహతి, కృతిక, నిహారిక, అక్షర, మనస్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. గాత్ర సహకారం కుమారి సాయి దీపికా పసుమర్తి , మ్రిదంగం శ్రీధరాచార్య వయోలిన్ ఫణిబాల నట్టువాంగం డాక్టర్ పసుమర్తి శేషుబాబు అందించారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం





**-బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 30 (నిజం చెపుతాంజిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి



**- కనుల పండువగా గణేష్ నిమజ్జనోత్సవం-**

**- సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తీసుకెళ్లాలి-**

కోదాడ, ఆగస్టు 30 ( నిజం చెపుతాం)విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ అన్నారు. శనివారం తమ పాఠశాల /కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని పాలేరు జలాశయంలో నిమర్జనం చేశారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు విద్యార్థినిలతో కలసి పట్టణంలో కోలాటంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యతో పాటు ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయలను భావి తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ ఇంచార్జ్ బోయినపల్లి గోవర్ధన్, అధ్యాపకులు కన్నయ్య, రాయుడు, రవీందర్ నాయక్, నాంచారాయ్య, వెంకటేష్, దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, రూబెన్, మధు, నాగిరెడ్డి,బ్రాహ్మణి, సుజాత, శాంత కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మండల రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



నాగారం ఆగస్టు 30. నిజం చెపుతాం ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటేతెలియజేయగలరని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి ఇ ఓ మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పిదాలు ఉన్నా చనిపోయిన వారి పేర్లు తొలగించకుండా ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగయ్య, ఆకుల బుచ్చిబాబు, కన్నబోయిన వెంకట బిక్షం, యాదవ రెడ్డి, సైదులు, అంజయ్య, అనంతుల వెంకటయ్య, పరశురాములు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, చంద్రమౌళి, ఈదుల కిరణ్, కూరం వెంకన్న, మల్లేష్, మహేందర్, బీఎస్పీ నాయకులు ఎర్ర రాంబాబు , తదితరులు పాల్గొన్నారు

## పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



అదిలాబాద్ ఆగస్టు 30,(నిజం చెబుతాం) గడిచిన వారం పది రోజులుగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వచ్చిన వరదల వల్ల నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించారు.నష్టాన్ని అంచనా వేసి దానికి సంబంధించిన నివేదికలు త్వరగా అందించాలన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు బేల మండల పరిధిలోని సాంగిడి గ్రామంలో శనివారం ఏ.ఈ.ఓ సతీష్,శివ,యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి పలువురు రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలన్న ప్రభుత్వ నిర్ణయంతో చేపట్టిన ఈ సర్వేలో నష్టం పై అధికారులు నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్ కు అందించరు.అయితే యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రుపేష్ రెడ్డి మాట్లాడుతూ సాంగిడి గ్రామంలోనే కాకుండా బేల మండలంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని న్యాయం చేస్తుందనీ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చవాన్ సుధాకర్,సామ రామ్ రెడ్డి,మంచికంటి సాయి,దయాకర్ పటేల్,తదితరులు ఉన్నారు.

## ఓటర్ లిస్ట్ పై అభ్యర్థుల స్వీకరణ

నేరడిగొండ ఆగస్టు 30, (నిజం చెపుతాం): నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఓటర్ లిస్టులో అభ్యంతరాలు, అనుమానాలని నివృతికోసం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నేరడిగొండ మండలంలోని పోలింగ్ కేంద్రాల జాబితాలను పరిశీలించిన, పలు అభ్యంతరాలు, సూచనలను ఎంపీడీవో శేఖర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తప్పుగా ఉన్న పేర్లను, అదేవిధంగా ఫోటోలు, ఇంటి అడ్రస్లను మార్చుకోవచ్చని ఎంపీ ఓ లక్ష్మణ్ మండల పార్టీ నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సాంబ్లీ సంతోష్, ఆకుల రాజేశ్వర్, అడే వసంత్, రాజిరెడ్డి అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



అదిలాబాద్ ఆగస్టు 30,(నిజం చెబుతాం) గడిచిన వారం పది రోజులుగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వచ్చిన వరదల వల్ల నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించారు.నష్టాన్ని అంచనా వేసి దానికి సంబంధించిన నివేదికలు త్వరగా అందించాలన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు బేల మండల పరిధిలోని సాంగిడి గ్రామంలో శనివారం ఏ.ఈ.ఓ సతీష్,శివ,యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి పలువురు రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు.అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలన్న ప్రభుత్వ నిర్ణయంతో చేపట్టిన ఈ సర్వేలో నష్టం పై అధికారులు నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్ కు అందించరు.అయితే యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రుపేష్ రెడ్డి మాట్లాడుతూ సాంగిడి గ్రామంలోనే కాకుండా బేల మండలంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని న్యాయం చేస్తుందనీ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చవాన్ సుధాకర్,సామ రామ్ రెడ్డి,మంచికంటి సాయి,దయాకర్ పటేల్,తదితరులు ఉన్నారు.

## మెడ్రన్ దోబీ ఘాట్ నిర్మించాలి..

**- నేటికీ వాగులోనే వృత్తి చేస్తూ లిజీవనంగడుపుతున్న రజకులు**

**- ప్రభుత్వాలు రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాని దుస్థితి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 30 (నిజం చెపుతాం) తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో గల తోళ్ళ వాగు వద్ద బట్టలు ఉతుకుతున్న రజకుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు. తోళ్ళ వాగు మీద ఆధారపడి. 20 .రజక కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి గత 30. సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు నేటికీ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రజకల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో మోడ్రన్ దోబీఘట్లు డిమాండ్ మేరకు గత ప్రభుత్వంలో 141 మున్సిపాలిటీల్లో రూ. 282. కోట్లతో ఒక్కోదానికి రెండు కోట్లు తో బిల్డింగ్ మిషన్లు ఇవ్వడానికి జీవో 94.ను విడుదల చేశారు గతంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి రజకులకు ప్రత్యేక స్థలం కేటాయించి తోల్లవాగు వద్ద మోడ్రన్ ధోబి గాట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు దోబీ ఘాట్స్ లేకపోవడంతో తీవ్ర వర్షాకాల సమయంలో వరద తీవ్రత పెరగడంతో ప్రమాదకర పరిస్థితులలో రజకులు వృత్తి చేస్తూ జీవన గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి రజకులకు దోబీఘట్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో.జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు.రజక వృత్తిదారులు.కొదురుపాక అంజన్న.భాగ్య.ముత్తునూరి శంకరయ్య.పద్మ. కొండపర్తి బాపు.స్వరూప.తదితరులు పాల్గొన్నారు

## కుటుంబాలను పరమర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బోథ్ ఆగస్టు 30,(నిజం చెబుతాం) బోథ్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ కంటి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోనీ ప్రవేటు హాసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అదేవిధంగా గట్ల గంగాధర్ మాజీ విడిసి అధ్యక్షులు నిన్న రాత్రీ స్వర్గీయులైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. అనంతరం దన్నూర్( బి) గ్రామానికి చెందిన మునిగేలా శైలజ ఇటీవలే స్వర్గీయులైరూ వారి కుటుంబా సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారూ,అదేవిధంగా పగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అప్పిగూడ డివిజన్ గణేష్ మండపాలను సందర్శించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 30 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ లోని కాకతీయ నగర్ మహేశ్వరి నగర్ లో ఎర్పాటుచేసిన గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ బోమ్మగోని రఘుపతి గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి చింతకింది ప్రవీణ్, అల్కాపురి సురేష్ బానోత్ రమేష్ నాయక్,కట్ట భాస్కర్ కొండేరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకుంటున్న పట్టించుకొని ప్రభుత్వం: పృథ్వీ రాజ్




సోమాజిగూడ, ఆగస్టు 30(నిజం చెప్తాం): సర్పంచ్ లు పెండింగ్ బిల్లులు రాక అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని పృథ్వీ రాజ్ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు, సర్వీ యాదయ్య గౌడ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు అన్నారు. సర్వీ యాదయ్య గౌడ్ అధ్యక్షతన సాగిన కార్యక్రమంలో పృథ్వీ రాజ్ మాట్లాడుతూ వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అభివృద్ధి పనులు చేసిన బిల్లులు చెల్లించడం లేదు, సర్పంచ్ లు పెండింగ్ బిల్లులు మంజూరు కొరకై నిరీక్షిస్తున్నారు, గత ప్రభుత్వం 17 నెలలు పెండింగ్ లో పెడితే, రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం వచ్చిన నెల నుండి 45 రోజుల లోగా బిల్లులు చెల్లిస్తామని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు అయిన సరే అనేక మార్లు ప్రభుత్వానికి శాంతి మార్గంలో వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించిన నేటి వరకు సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయక రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ పబ్బంగడుపుతున్న ప్రభుత్వానికి, నిరసనల ద్వారా బిల్లుల విషయం తెలుపుతామంటే రాత్రికి రాత్రి సర్పంచులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెడుతున్నారు బిల్లులు మాత్రం ఇవ్వడం లేదు రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు పెండింగ్ బిల్లులు రాక అయోమయానికి గురవుతూ అనేకమంది సర్పంచుల కుటుంబాలు అప్పుల వారి వేధింపులతో చిన్నాభిన్నం అవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, పెండింగ్ బిల్లులు మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే అప్పుల వారి వేధింపులతో అనేక మంది సర్పంచులు ఆత్మహత్యల బారిన పడే అవకాశం ఉంది. బిల్లులు మంజూరు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు, రెండు రోజుల లోగా మాకు సంబంధించిన బిల్లులు చెల్లించి మాట నిలబెట్టుకోండి. లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ రాజ్ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు, సర్వీ యాదయ్య గౌడ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు, నరేష్ ,మధుసూదన రెడ్డి,మహేష్ గౌడ్, రవీందర్ రావు, కొమరయ్య, పద్మ రెడ్డి, రాజేందర్, హేమలత, ప్రభాకర్ గౌడ్, సురేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ ఏకశిలకు పూజలు...





గండిపేట్, ఆగస్టు 30 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ సంఘం శ్రీ రామాలయం రామలీల మైదానంలో ఏర్పాటు చేయనున్న 108 ఫీట్ల పంచముఖ హనుమాన్ ఏకశిలాకు అమ్మవారిపేటలో ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం పరిగి, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాదు, బండ్లగూడ జాగీర్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, భాజపా పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, లింగారెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి దయానంద్, గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి టెంపుల్ మాజీ చైర్మన్లు గోవిందు, వసంత రెడ్డి, జగదీష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శోభ పాండే, లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంగం మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్త, మేడ సత్యనారాయణ, ఉప్పిడి రాజేష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేష్, శివకుమార్, సీనియర్ పాత్రికేయులు సదానంద్ ప్రసాద్, మల్లికార్జున్ తోపాటు భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## జై దుర్గా భవాని ఫ్రెండ్స్ గణేష్ మండపాన్ని సందర్శించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 30 (నిజం చెపుతాం) ఉప్పల్ చాకలి బస్తి లో జై దుర్గా భవాని ఫ్రెండ్స్ ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ లో ఏర్పాటు చేసిన చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాతలను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



కోదాడ, ఆగస్టు 30 ( నిజం చెపుతాం ) అన్నదానం పుణ్య కార్యమని గోపయ్య అన్నపూర్ణ నగర్ గణేష్ ఉత్సవం కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావు అన్నారు శనివారం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యుల దాతల సహకారంతో పూజా కార్యక్రమాలు వేద పండితుల చేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారన్నారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లడ్డు పాట పాడిన కమిటీ సభ్యుడు గంగరాజు కుటుంబానికి లడ్డును కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావ్ చేతుల మీదుగా అందజేశారు అదేవిధంగా విగ్రహ దాత కందిబండ వెంకన్న అన్నదాత వేమూరి వెంకట కృష్ణ మర్రి ఎర్రయ్య గుగులోతు సత్య నాయక్ ఎత్తపు యశ్వంత్ కొండ రాంబాబు లను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్రావ్ నిగిడాల వెంకట సీతారామయ్య పాయిలి లక్ష్మీనరసయ్య కన్నెబోయిన నాగేశ్వరరావు సుధా ప్రకాష్ కొట్టం శ్రీను వేమూరి మధు కన్నెబోయిన కన్నయ్య సీజర్ల సత్యనారాయణ బాలమషి రాజేందర్ దేవరంగుల ఆంజనేయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు తోట రమేష్ పాయిలి శ్రీనివాసరావు మేకల గంగరాజు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ పెద్ద చెరువు కొట్టుకుపోయిన లో లెవెల్ బ్రిడ్జి



హుజూర్నగర్ మండలం ఆగస్టు 30 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం గోపాలపురం రాయిని గూడెం మధ్యలో రాకపోకలు నిలిచిపోయాయి శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు భారీగా బూరుగడ్డ చెరువులోకి నీరు వచ్చి చేరింది ఆ నీటి ప్రవాహానికి బూరుగడ్డ పెద్ద చెరువులోని లోని బ్రిడ్జి కొట్టుకుపోయింది రైతులు ఇబ్బందులు గురవుతున్నారు ఈ వార్తలకి పంట పొలాలు మునిగినాయి కావున నో లవ్ బ్రిడ్జిని త్వరగా నిర్మించి రైతులు ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి...

**- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

**- ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు, ఆగస్టు 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మణుగూరులోని శ్రీశ్రీ నగర్ లోని నాగుల జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, “బాల కార్మిక వ్యవస్థ ఒక సాంఘిక దురాచారం. దీని వల్ల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది” అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడికి వెళ్లని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి, బాల కార్మికులు లేని మండలంగా మణుగూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి,, మున్సిపల్ కమిషనర్ అంగన్వాడి కార్యకర్తలు మరియుఅధికారులు పాల్గొన్నారు బాలల హక్కులపై చట్టాలు, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, బాలల అక్రమ రవాణా నిషేధం వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు మాధవి హరి అంగన్వాడి కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ - కటారపు వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

**- ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం**

తిరుమలాయపాలెం, ఆగస్టు 30 నిజం చెప్పుతం న్యూస్,,విద్యాశాఖలో 25 సంవత్సరాల పాటు నిరంతరమైన సేవలందించిజిల్లా విద్యా అభివృద్ధికి విశేష కృషి చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కటారపు వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,సహచరులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 12 సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం మండలంలో సేవలందించిన సమయంలో ఆయన ఎటువంటి మచ్చలేని, క్రమశిక్షణాత్మక అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన కృషితో పథక పనుల్లో పారదర్శకత నెలకొని, పేద ప్రజలకు ఉపాధి హామీ మరింత బలపడిందని పలువురు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కేంద్రంలోని అధికారులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్




మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వారు శాలువా కప్పి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటు భార్య విజయలక్ష్మి కూడా కార్యక్రమానికి హాజరై అందరి శుభాకాంక్షలు అందుకున్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆయన అనుభవం సమాజ సేవకు ఉపయోగపడాలన్న ఆకాంక్షను పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.


# బాలికలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి





హుజూర్‌నగర్,ఆగస్టు30,(నిజం చెపుతాం) బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేలా సంసిద్ధులై ఉండాలని సబ్ డివిజన్ షీటీం హెడ్ కానిస్టేబుల్ కవిత అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో షీటీం ఆధ్వర్యంలో బాలికలకు సమాజ స్థితిగతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రతి సమస్యకు బాలికలు ఎదురొడ్డి నిలబడాలని తెలిపారు.ఆడపిల్లలుఅన్ని రంగాలలో రాణించి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.సత్ప్రవర్తన లేకపోతే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందో వివరించారు.అనంతరం పాఠశాలలో ఫుడ్ పేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురుగన్,కానిస్టేబుల్ జ్యోతి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# ఈటీపి ప్లాంట్‌కి అనుమతి ఇవ్వవద్దు



నాగారం ఆగస్టు 30. నిజం చెపుతాం మండల పరిధిలోని ఈటూరు ఆవాస గ్రామం ప్రగతి నగర్ లో రఘురామ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఏర్పాటు చేసే ఈ టీ పీ ప్లాంట్ కి అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టి పి ప్లాంట్ నిర్మాణం సర్వే నంబర్ 127 128 138 భూమి లో ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అక్కడ ప్లాంట్ నిర్మాణం వలన వ్యర్థ నీరు నిల్వ ఉండి గ్రామంలోకి దుర్గంధం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీస్ నుండి వచ్చే వ్యర్థ నీటి దుర్గంధం వలన శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. ప్లాంట్ నిర్మాణం కొరకు ఇండస్ట్రీస్ వెనకాలే తగినంత స్థలం ఉన్నప్పటికీ నివాస ప్రాంతాల ప్రక్కన ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. వ్యర్థ నీరు పంట పొలాలకు వదలడం వలన భూసారం దెబ్బతిని పంటలు పండక భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా రఘురాం ఇండస్ట్రీస్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈటీపీ ప్లాంట్ అనుమతిని నిలిపివేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనానికి డీజే లకు పర్మిషన్ లేదు

**- పస్రా సీఐ పి.దయాకర్**

గోవిందరావుపేట ప్రతినిధి జులై 30( నిజంచెపుతాం) గోవిందరావుపేట మండలంలో ఈనెల 27 తారీకు నాడు ప్రారంభమైన వినాయక చవితి పండుగను చివరి రోజున నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి డీజే కానీ సౌండ్ బాక్స్ లు పెట్టరాదని పస్రా సిఐ తెలిపారు. గణేశుని నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లాలని డీజే లు, సౌండ్ బాక్సులు పాటలు పెట్టి మరియు మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని తెలిపారు. గోవిందరావుపేట, తడ్వాయి మండలంలోని డీజే ఓనర్లను పిలిచి వారికి తగు సూచనలు తెలియజేశారు. ఎవరైనా నిమజ్జనం రోజు డీజే లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పస్రా ఎస్సై ఏ. కమలాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మత్తు పదార్థాలు యువత వదిలిపెట్టాలి

ఏటూరునాగారం ఆగస్టు 30(నిజం చెపుతాం)ములుగు జిల్లా ఏటూరు నాగారం గవర్నమెంట్ ఆర్.ఐ.టి.ఐలో "మత్తు పదార్థాల నిర్మూలన" పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సాదిక్ , తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.మత్తు పదార్థాల వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమవుతాయి విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు సమాజంలో అనేక నేరాలు పెరుగుతాయి అందువల్ల యువత మత్తు పదార్థాలను వదిలిపెట్టి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆర్.ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ శ్రీ జగన్మోహన్ రెడ్డి , సూపరిండెంట్ పి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్స్ మువీన్ కుమార్,






పాపారావు, నరేష్, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ విక్రమ్, ఏటీసీ సిబ్బంది మరియు సమ్మయ్య కొండల్ రిజ్వాన జాకీర్ హుస్సేన్ బాబు జూనియర్ అసిస్టెంట్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 30 (నిజం న్యూస్) శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సమాచార కమిషన్ బృందం కమిషనర్లు శ్రీ బోరెడ్డి అయోధ్య రెడ్డి, శ్రీ పివి శ్రీనివాస రావు, శ్రీమతి మోహ్సినా పర్వీన్, శ్రీ దేశాల భూపాల్, కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించి మొక్క నాటారు. అనంతరం జిల్లాలోని పిఐఓస్, ఏపీఐఓస్, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పౌర సమాచార అధికారులు సహాయ పౌర సమాచార అధికారులకు అవగాహన కల్పించి అట్టి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుందని తెలియజేశారు. సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారులు చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను సహృదయంతో వారి అర్జీలను స్వీకరించి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని, అందుకు సంబంధించి వారి సిబ్బందిని కూడా చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేసే వారి పట్ల కూడా ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించాలని తెలియజేశారు. ప్రపంచంలోనే సమాచార హక్కు చట్టం అమలులో మన తెలంగాణ ఎనిమిదవ స్థానంలో ఉందని, దీని ద్వారా ప్రజలందరికీ మనము పారదర్శకమైన పరిపాలన అందించడం వల్లనే సాధ్యపడిందని తెలియజేశారు.చట్టంలోని కొన్ని కీలకమైన సెక్షన్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటికి సంబంధించి, గౌరవ హైకోర్టు,




సుప్రీంకోర్టు వారి యొక్క తీర్పులను కూడా దృష్టిలో పెట్టుకుని సులువుగా అంశాలను పరిగణలోకి తీసుకొని, ఆర్జీలను పరిష్కరించవచ్చని తెలియజేశారు సమాచార హక్కు చట్టం క్లిష్టమైనది కాదని దానిమీద ప్రతినిత్యం శ్రద్ధ వహిస్తూ కొన్ని సెక్షన్ల పట్ల అవగాహన కలిగి ఉంటే దరఖాస్తులన్నీ త్వరగా పరిష్కరించగలమని పేర్కొన్నారుదరఖాస్తు దారులు చేసుకున్న సమాధానాలను నిర్ణీత గడువులోపు ఇవ్వకపోతే ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు జరిమానా విధించడం జరుగుతుందని అందువలన అధికారులు జాగ్రత్తగా వహించి నిర్ణీత కాల వ్యవధిలో ఆర్జీలను పరిష్కరించాలని సూచనలు చేశారు. అధికారులు, సమాచార కమిషనర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటారని అందువలన విధుల పట్ల అలసత్వం వహించరాదని, గౌరవ కమిషన్ కమిషనర్లు నిర్దేశించారు. జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు,అనంతరం సమాచార కమిషన్ ముందుకు వచ్చిన జిల్లాకు సంబంధించి (12) శాఖలు, (115) అప్పీలు నలుగురు కమిషనర్లు ప్రత్యేకంగా అప్పిల్లను పరిష్కరించారు. అధికారులు అప్పిల్లకు సంబంధించిన దస్త్రాలను రాష్ట్ర సమాచార కమిషన్ ముందు సమర్పించి వారి వాదనలను వినిపించారు. తద్వారా అప్పీల్లన్నీ పరిష్కరించారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు,

**- ఒకవేళ ఏదైనా సైబర్ నేరం జరిగితే గోల్డెన్ అవర్ సమయంలోనే పిర్యాదు చెయ్యాలి టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,ఆగస్టు, 30 (నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణం, కంకరబోర్డ్ ప్రాంతంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు మరియు విద్యావంతులు కూడా సైబర్ నేరగాళ్ల చేతిలోపడి లక్షల రూపాయలు నష్టపోతున్నారని, మనీ ట్రాన్జక్షన్ సమయంలో, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, మరియు ఓటిపి లు తదితర మార్గాల ద్వారా సైబర్ నేరగాళ్లు లక్షల రూపాయల్లో మోసం చేస్తున్నారని అట్టి నేరగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ



ఎవరైనా సైబర్ నేరానికి గురైతే గోల్డెన్ అవర్ టైంలోనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపర్చునారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఎస్సైలు టి. ప్రశాంత్ బాబు, కే. శివ, బీ. మౌనిక, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ లీకేజీపై పట్టింపేది

ఏటూరునాగారం ఆగస్టు 30 (నిజం న్యూస్) ఏటూరునాగారంలోని డిగ్రీ హాస్టల్ ముందు, ఐటీడీఏ క్వార్టర్స్ వద్ద రెండు చోట్ల మిషన్ భగీరథ తాగునీరు లీకేజీ అవుతోంది. దీంతో స్థానికులు నీరు వృథాగా పోతుందని వాపోతున్నారు. పైపు లైన్ పగిలి నీరు డ్రైనేజీలో కలుస్తుందని, గ్రామ పంచాయతీ కార్యదర్శికి అనేకసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై నీరు లీకేజీతో బురదగా మారి ఇబ్బంది పడుతున్నామన్నారు.



# ఘనంగా వినాయక పూజలు...

జడ్చర్ల ఆగస్టు 30, (నిజం చెపుతాం) వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల పట్టణలోని అంజనాద్రి కాలనీలో ప్రతిష్టించిన ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ వినాయక మండపంలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి కాలనీ మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు



# తొరూరు పట్టణం 9వ వార్డులో గణపతి ఉత్సవాలు





తొర్రూరు టౌన్ ఆగస్టు 30(నిజం చెప్పుతాం) తొర్రూర్ పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజున గణపతి మండపాలలో హోమములు మరియు కుంకుమ పూజలు ఘనంగా జరుపుకున్నారు భక్తులు మాట్లాడుతూ గణపతి నవరాత్రు ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని తెలిపారు ఎలాంటి విఘ్నాలు ఉన్నా తొలగిపోతాయని అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ గణనాధుని వేడుకుంటారు 9వ వార్డులో ఘనంగా మహిళలు కుంకుమ పూజ చేసుకున్నారు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో పదవీ విరమణ పొందిన వారిని కొనసాగించవద్దు

**-బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి**
**-దేవస్థానం డీఈఓ కు వినతి పత్రం అందజేత**

యాదగిరిగుట్ట(కొండ)ఆగస్టు30(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట దేవస్థానంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి కొనసాగించవద్దని కోరుతూ బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు శనివారం యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన కార్యాలయంలో దేవస్థానం డీఈఓ భాస్కర్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డీఈఓ ను కోరగా వారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని బీఆర్ఎస్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాపట్ల నరహరి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల పదవీ విరమణ చేసిన కొందరు ఉద్యోగులను తిరిగి వారి సర్వీసును కొనసాగిస్తున్నారని, రాజకీయ నాయకుల అండదండలతో తిరిగి పదవిలో కొనసాగించండి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. పదవి విరమణ చేసిన వారిని తిరిగి కొనసాగించకూడదని,దీని వల్ల దేవస్థానానికి నష్టం జరుగుతుందని, ఉన్నత చదువులు చదువుకొని అన్ని అర్హతలు ఉన్న అనేక మంది నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో అలాంటి నిరుద్యోగులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా దేవస్థానంలో కింది స్థాయిలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగులను



వారి వారి అర్హతల మేరకు ప్రమోషన్లపై పై స్థాయికి తీసుకోవాలని పదవీ విరమణ పొందిన వారిని తిరిగి కొనసాగించడం వల్ల కిందిస్థాయిలో పనిచేస్తూ అన్ని అర్హతలు ఉన్న వారికి సరైన అవకాశాలు రావన్నారు. పదవి విరమణ చేసిన వారిని వారి సర్వీస్ ను పొడిగిస్తూ తిరిగి కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవపూజ అశోక్, ముక్కెర్ల సతీష్ యాదవ్, పాండవుల భాస్కర్ గౌడ్, బండి వాసు, వాసం రమేష్, దండే బోయిన వీరేష్, నర్సింగం పురుషోత్తం, నరసింహారెడ్డి, కంసాని స్వామి, ఉప్పలయ్య,బండ రామస్వామి, భక్తకన్నప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతిపత్రం: బిజెపి

**- మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల జానయ్య**

మునుగోడు ఆగష్టు 30 (నిజం న్యూస్): భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య మునుగోడు ఎమ్మార్వో కి స్థానిక సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఇన్చార్జి కాసాల జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామాలకు లింకు రోడ్లు లేవని,గ్రామాలలో మురికి కాలువల సమస్యల వల్ల దోమలు అధికంగా ఉండి ప్రజలకు విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని మునుగోడు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. పట్టణ కేంద్రంలో ఉన్న వైన్స్ షాపులను ఊరు బయటకు తరలించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం అందజేయాలని అర్హులైన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రతి రైతుకు సకాలంలో ఎరువు బస్తాలు







యూరియా266 రూపాయలకే అందించాలని నకిలీ రసాయన మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సీ.పీ.ఎస్ ను రద్దు చేయాలి. పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా కార్యదర్శి గేర నరసింహ మరియు ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు**

మునుగోడు ఆగష్టు 30 (నిజం న్యూస్): సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం ధర్నా పోస్టర్ ను ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల ఆవిష్కరణ చేయడం జరిగిందనీ జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా , పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్కరించాలని సెప్టెంబర్ 1 న పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, వెంకటేశ్వర్లు, విలియం రాజు, బాలరాజు, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్, మహేష్, కవిత, సావిత్రి మరియు ప్రవళిక పాల్గొన్నారు...

# కృషి ఐటిఐలో గణేష్ ఉత్సవాలు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 30(నిజం చెపుతాం)కృషి ఐటీఐలో వినాయక చవితి నవరాత్రి సాంస్కృతిక భాగంగా కృషి ఐటీఐ క్యాంపస్ నందు ఉట్టి ఉత్సవాలను యాజమాన్యం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కృషి ఐటిఐ కళాశాల విద్యార్థులు డీజే చప్పుడు లేకుండా కేవలం భజన మరియు సంస్కృతిక కార్యక్రమాలతోనే ఈ నవరాత్రులు జరుపుకుంటున్నారు. విద్యార్థులు వారి భక్తి శ్రద్ధలతో ఆ గణాధిపతుడుని పూజించాలని వారి పూజాఫలం ఆలకించి మా విద్యార్థులకు ఆశీస్సులు ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు గడ్డం శ్రీనివాస్,బచ్చు రాజేశ్వర్,వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ లు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కృషి ఐటిఐ ప్రిన్సిపల్ నామోజు రమేష్,శ్రీ వాగ్దేవి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకుబ్ బాబా,శ్యామ్ కుమార్,పాండురంగం, నాగమల్లేష్ సుమలత,మోయిన్,దీపిక,ఆర్తి,కృష్ణ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌరులు తమ హక్కులను పొందాలి

**-విద్యతోనే ఏదైనా సాధించవచ్చు**
**-ప్రతి నెలాఖరులో సివిల్ రైట్స్ డే నిర్వహించాలి**
**-అవగాహన సదస్సులో కలెక్టర్ హనుమంతరావు**

యాదగిరిగుట్ట,ఆగస్టు30(నిజంచెబుతాం) సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలోని పెద్ద మాసాయిపేట ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం( సివిల్ రైట్స్ డే ) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రెండే కులాలు ఉంటాయని ఒకటి చదువుకున్న వారి కులం, రెండోది చదువుకోని వారి కులం అని అన్నారు. కులాలు అంతరించిపోతాయని, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునని చదువు ఒక్కటే అంతరాలను దూరం చేస్తుందన్నారు. తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని అక్కడ మంచి నాణ్యమైన విద్య అందిస్తున్నారని, నేను ప్రభుత్వ పాఠశాల నుండి చదువుకొని ఈ స్థాయికి వచ్చానన్నారు. ప్రభుత్వ వ్యవస్థల్ని గౌరవించాలని,పదవ తరగతి పాసైన విద్యార్థులను ఐటిఐ లో చేర్పించాలని వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. చదువుకునే పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు దృష్టి




సారించాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలని, సివిల్ రైట్స్ డేను ప్రతి నెల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు,పెద్ద మాసాయిపేట పరిధిలో పలు సమస్యలు సీసీ రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలు పరిష్కరించలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరియు దళితులకు సంబంధించిన 851, 726 సర్వే నెంబర్లులో భూ సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాది నాగారం అంజయ్య, కొడారి వెంకటేష్, సుదర్శన్, ఎస్సై సుధాకర్, వ్యవసాయ శాఖ అధికారి, పి ఆర్ ఏ ఈ, విద్యుత్ శాఖ ఏఈ,ఎంఈఓ మరియు మాజీ సర్పంచ్ వంటేరు సువర్ణ, మాజీ ఎంపీటీసీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణుల సమావేశం



తంగళ్లపల్లి, ఆగస్టు 29, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల గురించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మన ఇన్చార్జిలను నియమించిన సందర్భంగా వారితో మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

# కేబినెట్ నిర్ణయం చారిత్రాత్మకం:బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజపేట,ఆగస్టు30 (నిజంచెబుతాం) తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని శనివారం రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రత్యేక జీవోతో



అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల కు సహకరించని పార్టీలు బిసిల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. న్యాయపరమైన అవరోధాలను ఎదుర్కోవడానికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజాపాలనలో - కార్మికుల పస్తులు

**- యాజమాన్యం ఆధిపత్యం కార్మికుల అవస్తలు:**
**- కూలి పెంచే వరకు సమ్మె కొనసాగుతుంది:**
**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరాముల రమేష్ చంద్ర:**

తంగళ్లపల్లి, ఆగస్టు 30, (నిజం చెపుతాం):తమ కూలి పెంచాలని టెక్స్టైల్ పార్క్ కార్మికులు చేస్తున్న సమ్మె ఈరోజు 12 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా ఈరోజు టెక్స్టైల్ లో కార్మికులు అందరూ సమావేశం అయ్యి రోడ్డుమీదికి వచ్చి నినాదాలు చేస్తూ నిరసన తెలుపటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్డర్ వస్త్రానికి మీటర్ కు అధిక రూపాయల లాభం తీసుకుంటూ కూడా కార్మికుల కూలీ పెంచకుండా యజమానులు శ్రమ దోపిడీ చేస్తున్నారని, ప్రభుత్వ వస్త్రాలకు సిరిసిల్లలో కార్మికులకు వస్తున్న వేతనంలో సగం వేతనం కూడా పార్కు కార్మికులకు రావట్లేదని ప్రస్తుతం టెక్స్టైల్ పార్క్ లో ఉత్పత్తి అవుతున్న ప్రభుత్వ ఆర్డర్ సోషల్ వెల్ఫేర్ వస్త్రానికి ఒక మీటర్ కు దాదాపుగా 20 రూపాయల లాభం తీసుకుంటున్నప్పటికీ కార్మికుల కూలీ పెంచేందుకు ముందుకు రాకపోవడం దుర్మర్గం అని, టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాలకు కార్మికులకు రోజుకు కనీసం 1000రూ వేతనం వచ్చే విధంగా కూలి పెంచాలని అన్నారు. ఇక్కడ ఉన్న శాసనసభ్యులు గారు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ హిందువులు బంధువులు అంటూ ప్రజల సమస్యలు నుండి దృష్టి



మళ్లిస్తూ తన రాజకీయ జీవితం పబ్బం గడుపుకుంటున్నారని, కార్మికుల ఆకలి కేకలు మీకు వినపడవా అని ప్రశ్నించారు., సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి గారు స్పందించి యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. లేకుంటే కార్మికులందరూ కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని, పోరాటం ఉదృతం చేసి మా న్యాయమైన డిమాండ్స్ సాధించుకునే వరకు ముందుకు వెళ్తాం, పార్కులో కూలి పెంచే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ పార్కు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, జెల్ల సదానందం, కారంపూరీ మహేష్, కనుకయ్య కిషన్, శ్రీకాంత్, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, ఆంజనేయులు, భాస్కర్, సత్యనారాయణ, రమేష్, అంబదాస్, రాజేష్, శంకర్, వేణు, రాజశేఖర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

తుర్కపల్లి, ఆగష్టు 30(నిజం చెపుతాం) : మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ స్టేషన్లో, ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, బిజెపి పార్టీ ప్రతినిధులు మేకల శ్రీనివాస్ యాదవ్ ,కనకయ్య, సిపిఎం పార్టీ ప్రతినిధి పోతరాజు జహంగీర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధిత అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి






**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 30 (నిజం చెపుతాం) శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్లో వరి ధాన్యం కొనుగోళ్ల కోసం పిఎసిఎస్, ఐకెపి, మెప్మా ద్వారా 414 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. సన్న రకం దొడ్డు రకం కలిపి నాలుగు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రకం రూ. 2389, కామన్ రకం రూ. 2369 గా ఉందన్నారు. హార్వెస్టింగ్ మొదలయ్యేనాటికి వరి ధాన్యం కొనుగోలు చేసే విధంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి కొనుగోలు పీపీసి ఇన్చార్జిలకు కమిషన్ విడుదల.ఖరీఫ్ 2023 -24 సీజన్ కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసిన పిపిసి ఇన్చార్జిలకు క్వింటాలుకు రూ. 32 చొప్పున రూ. 6.06 కోట్ల కమిషన్ మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా రబీ 2023 24 సీజన్ కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసిన పిపిసి ఇన్చార్జిలకు క్వింటాలుకు రూ. 32 చొప్పున రూ.2.79 కోట్లు కమిషన్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పౌరసరఫరాల డిఎం, పౌరసరఫరాల అధికారి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అందజేశారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్మోహన్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డీఏవో ఆంజనేయులు గౌడ్, డి సి ఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో బిక్షాటన చేయించడం చట్ట రీత్యా నేరం





కాకినాడ, ఆగస్టు 30 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి, సిహెచ్.లక్ష్మీ కాకినాడ జిల్లా వారు ఆదేశాలు మేరకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు అద్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది మరియు చైల్డ్ లైన్ 1098, కార్మిక శాఖ సంయుక్త ఆద్వర్యంలో కాకినాడ జిల్లా స్త్రీ పరిసర ప్రాంతాలలో వీధి బాలల గుర్తింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో నలుగురు స్త్రీ పిల్లలను గుర్తించడం జరిగింది. వీరు పల్నాడు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన వారు, ఈ పిల్లల తల్లి స్త్రీ దంద్రులు జీవన ఉపాధి కొరకు ప్లాస్టిక్ డబ్బాలు సామాన్లు అమ్ముకుంటూ మారియు గ్యాస్ స్టవ్ రిపేర్ చేస్తూ కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద కొత్తూరు ప్రాతం లో నివాసం ఉంటున్నారు. ఈ గుర్తించబడిన నలుగురు పిల్లలు లో ఒకరిని స్థానిక ఎంపీపీ స్కూల్లో, మరోకరిని జడ్.పి.హెచ్ స్కూల్లో, మరియు మిగతా ఇద్దరు పిల్లలను స్థానిక అంగన్వాడి స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఈ పిల్లల యొక్క తల్లిదండ్రులకి %ఽ% పిల్లలతో బిక్షాటన చేయకూడదని విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ ఇవ్వడం ఏ జరిగింది. ఇకపై పిల్లలతో బిక్షాటన చేయిస్తే పిల్లల న్యాయ చట్టం సెక్షన్ 76(1) ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వివరించి వారి నుండి అంగీకార పత్రం తీసుకోవడం జరిగింది. మరియు బిక్షాటన చేస్తూ బాలలు ఎవరైనా కనిపించినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి క్షి సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు, సంరక్షణ అధికారులు కె. శ్రీనివాస్, ( పి ఓ ఐ సి), శ్రీమతి.జె. విజయ, పి ఓ - ఎన్ఐసి), సుధాకర్ (ఎల్పిపిఓ) సి హెచ్ ఎల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కార్మిక శాఖ నుండి ఏ ఎల్ ఓ కార్తీక్, దుర్గ రాణి, లక్ష్మీ, చినబాబు దుర్గ భవాని, క్రాఫ్ట్ ఎన్జీవోస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ లో విజయ విగ్నేశ్వరస్వామిని దర్శించు కున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్ శ్రీ విజయ విగ్నేశ్వర స్వామి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు రేగా కాంతారావును ఘనంగా ఆహ్వానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.దేవాలయ అభివృద్ధి కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని రేగా కాంతారావు హామీ ఇచ్చారు.స్వామి దర్శనానికి స్థానిక భక్తులు, హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సుధా వెంకటేశ్వర్లు యాదగిరి గౌడ్ అక్కినపల్లి సత్యనారాయణ సెంట్రింగ్ ప్రసాద్ రాహుల్ ఎడారి శ్రీను నక్క సురేష్ నక్క వాసు బంటి ధరణి మహేష్ దుర్గ నగేష్ సుందరయ్య నగర్ ఆలయ కమిటీ సభ్యులుమరియు భక్తులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ సమావేశం విజయవంతంగా జరిగింది






కాకినాడ ఆగస్టు 30 (నిజం ప్రతినిధి): బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ట్రెజరర్ మరియు రూరల్ నియోజవర్గ ఇన్చార్జి సాధనాల రాజు అధ్యక్షత వహించగా కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం ముఖ్య పాత్ర పోషించారు ఈ సమావేశంలో నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు దడాల సతీష్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ సుధాకర్ నియోజవర్గ సెక్రటరీ కొల్లబత్తుల నాగేశ్వరావు నియోజకవర్గ ట్రెజరర్ అనసూయ రమణ రూరల్ మండల అధ్యక్షులు సలాది ఇమ్మానియేల్ రాజు మరియు బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్ కి ఘన సత్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఆగష్టు, 30..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు .గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్, తెలుగు అధ్యాపకుడు పి.ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.... తెలుగు భాష మాట్లాడితే స్వాంతన చేకూరుతుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే సంగీతానికి అనువైన ఏకైక భాష తెలుగు అని కొనియాడారు. పద్య రచన కలిగిన భాషగా తెలుగు ఖ్యాతికెక్కిందన్నారు. ప్రపంచంలో ప్రతి మూల తెలుగు వారు ఉండటం గర్వకారమని పేర్కొన్నారు. అనంతరం ప్రభాకర్ ని ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.వైస్ ప్రిన్సిపల్ పద్మజ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాసరావు, తెలుగు హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. వి. రమణ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బగాయత్ లో వైభవంగా గణనాథుడికి పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఆగస్టు 30 (నిజం చెపుతాం) ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ నూతనంగా వెలసిన భగయత్ నూతనంగా ఏర్పడ్డ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక చతుర్దశి సందర్భంగా గణనాథుని ఏర్పాటు చేశారు నాలుగవ రోజు గణేష హెూమము మరియు శివ నామస్మరణ తో వినాయకునికి ఘనంగా పూజలు చేశారు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గణనాథుని భక్తులు భగయత్ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.ఎం.సి.లో మాస్ కాపీయింగ్ పై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 30: -ఇటీవల స్థానిక రంగరాయ వైద్యకళాశాల (ఆర్.ఎం.సి.)లో జరిగిన జి.ఎన్.ఎం. పరీక్షల్లో ప్రత్యక్షంగా స్లిప్పులు పెట్టి మాస్ కాపీయింగ్ కు పాల్పడ్డ వైనాన్ని పలు పత్రికలతోపాటు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై జిల్లాకలెక్టర్ గానీ, అధికారులు గానీ చర్యలు తీసుకోలేదు. ఈ వ్యవహారంపై తూరంగి మాజీ ఎంపీటీసీ శనివారం జిల్లా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 28న జరిగిన పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగలేని జీజీహెచ్ పర్యవేక్షణాధికారి ప్రకటన చేస్తూ, ఇదంతా మీడియా కావాలని చేసిందని, తమ తప్పులేదని జర్నలిస్టులపై ఆరోపణలు చేశారు. కానీ సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వీడియోలు, పరీక్షాకేంద్రం వద్ద వున్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే వీడియోలో ఉన్నవారు విద్యార్థులా లేక నకిలీయా తెలుస్తుందని, ఇంత వ్యవహారం జరిగినా తప్పుజరగలేని చెప్పడం ప్రభుత్వాధికారులు కావాలనే చేస్తున్నట్టు తెలుస్తుందని, తక్షణం ఈ వ్యవహారంపై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. అంతేకాకుండా తప్పుచేసిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పితాని డిమాండ్ చేశారు.

# ఘనంగా మాతృభాష మరియు జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించిన రాధిక కాన్సెప్ట్ స్కూల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కి చెందిన ప్రముఖ పాఠశాల అయినా రాధికా కాన్సెప్ట్ హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృభాషా దినోత్సవం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా తెలుగు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు అదేవిధంగా పాఠశాలలో తెలుగు భాష పై వ్యాసరచన మరియు క్రీడల నిర్వహించి పిల్లల్లో నూతన ఉత్సవాన్ని నింపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమానులు జి .మధుసూదన్ రెడ్డి సార్ జయసింహారెడ్డి సార్, సంపత్ రెడ్డి సార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరేష్ సార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.